

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 88 | ఎడిటర్ : బరిగెల శివ | బుధవారం 19, ఫిబ్రవరి 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాజ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్







# ఎస్సీ రిజర్వేషన్ల ఫలాల శాతాన్ని పెంచండి !

## వర్గీకరణ సమస్య చివరి దశకు చేరింది



అనుబంధం

| కేటగిరి | గ్రూప్ పేరు | కులాల సంఖ్య | జనాభాలో శాతం (2011 జనాభా లెక్కల ప్రకారం) | సిఫారసు చేసిన రిజర్వేషన్ శాతం |
|---|---|---|---|---|
| గ్రూప్ - I | సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన/ పట్టించుకోని షెడ్యూల్డ్ కులాలు | 15 | 3.288 | 1 |
| గ్రూప్ - II | మధ్యస్థంగా లబ్ధి పొందిన షెడ్యూల్డ్ కులాలు | 18 | 62.748 | 9 |
| గ్రూప్ - III | మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలు | 26 | 33.963 | 5 |
| మొత్తం | | 59 | 100 | 15 |

- రిజర్వేషన్ చిక్కులను తెంపేసిన ముఖ్యమంత్రి,కమిటీ సభ్యులు
- చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టిన సీఎం
- వందేళ్లు కాదు వేయ్యేండ్ల పాటు చిరకాలం నిలిచిపోయే సాహసం
- అన్ని కులాలకు సమన్యాయం చేసే దిశగా మార్గదర్శకాలు
- చరిత్ర తిరగరాసిన సీఎంను చిరకాలం గౌరవించుకోవాలి
- ఎస్సీ వర్గీకరణ శాతాన్ని పెంపునకు ప్రభుత్వం యోచిస్తుంది
- ప్రస్తుతమున్న 15శాతం నుండి 18 శాతానికి పెంచుకునే అవకాశం కలదు
- ఎస్సీ వర్గీకరణ ఉద్యమ రథసారథి పద్మశ్రీ మంద కృష్ణమాదిగ
- ఎస్సీ జనాభా లెక్కలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేసిన మంత్రి దామోదర రాజనర్సింహ
- మాదిగ ఉద్యమ అమరవీరుల త్యాగాలకు న్యాయం చేయండి : డాక్టర్ బరిగెల శివ

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలను తెలంగాణ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలుపరచి మాట నిలబెట్టుకుందని డాక్టర్ బరిగెల శివ అన్నారు. చారిత్రాత్మక నిర్ణయానికి శ్రీకారం చుట్టిన సీఎం రాష్ట్ర ప్రజల యోగక్షేమాల కొరకు ఎంతైతే పాటుపడుతున్నాడో అదే క్రమంలో ఎస్సీ వర్గీకరణ అమలుపట్ల ఎన్ని అభ్యంతరాలు తలెత్తిన ఎన్ని అడ్డంకులు సృష్టించబడిన వాటన్నిటిని లెక్కచేయకుండా సుప్రీంకోర్టు ధర్మాసనం ఇచ్చిన తీర్పు మేరకు రాష్ట్ర పరిధిలో సబ్ కమిటీ వేసి ఎస్సీ ఉపకులాల లెక్కల జాబితాలను పక్కాగా తీసుకొని ఏబీసీ వర్గీకరణకు ఆమోదం తెలపడం అత్యంత గౌరవమన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ కులాలు ఎస్సీ ఉపకులాలు 20 శాతం మేరకు పెంచి రిజర్వేషన్ ఫలాలను ప్రభుత్వం అమలుపరిచే విధంగా కోరినప్పటికీ అసెంబ్లీలో తీర్మానించిన ఆమోదం లెక్కల ఆధారంగా 15శాతం రిజర్వేషన్లను

- మిగతా 3లో..







డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# అధికారుల తీరుపై.. సీఎం ఆగ్రహం

- సీఎం సాహసం గొప్పది
- ఉన్నతాధికారుల మార్పుకు రంగం సిద్ధం.?
- ప్రజా సేవలో నిర్లక్ష్యమే సీఎంకు కోపం తెప్పించిందా?
- కార్యాలయాలు కదలని కలెక్టర్లపై సీఎం గరం గరం
- ప్రభుత్వ అధికారులు ప్రజలను పట్టించుకోవడం లేదు
- ప్రభుత్వం సేవ చేస్తుంటే అధికారులు కాలయాపన చేస్తున్నారు
- లక్షల్లో జీతం లగ్జరీ లైఫ్ ప్రజాసేవ పక్కదారి
- అధికారుల బదిలీలకు రంగం సిద్ధమవుతుండడంతో రాష్ట్రమంతా ఒకటే గుబులు
- మంత్రులారా పైరవీలు చేయకండి
- డాక్టర్,బరిగెల శివ జై భీమ్ సంస్థల,చైర్మన్



3

# తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న... సీఎం రేవంత్ రెడ్డి





**షీల్డ్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యమంత్రి**
**దేశంలోనే సైబర్ సేఫ్టీలో మన రాష్ట్రాన్ని నంబర్ వన్ గా నిలపడమే మా ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది**
**డిజిటల్ సేఫ్టీ,ఫ్యూచర్ గురించి చర్చించేందుకు ఇవాళ షీల్డ్ 2025ని నిర్వహించుకుంటున్నాం**

హైదరాబాద్(జై భీమ్ న్యూస్)

మొదటిసారి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో,సైబరాబాద్ పోలీస్, సొసైటీ ఫర్ సైబరాబాద్ సెక్యూరిటీ కౌన్సిల్ ను అభినందిస్తున్నా. తెలంగాణను నంబర్ వన్ సైబర్-సేఫ్ స్టేట్‌గా మార్చడానికి కలిసి పనిచేస్తున్న మీ అందరినీ ఇక్కడ కలుసుకోవడం సంతోషంగా ఉంది. దేశంలో సైబర్ నేరగాళ్లు గత ఏడాది రూ.22,812 కోట్లు దోచుకున్నారని ఒక అంచనా. ఇది మన ఆర్థిక వ్యవస్థకు,మన పౌరులకు ముప్పు. ఈరోజుల్లో ఫేక్ న్యూస్ అనేది మరో ప్రధానమైన ముప్పు. సోషల్ మీడియాలో తప్పుడు సమాచారంతో సమాజంలో గందరగోళం ఏర్పడుతుంది. సైబర్ సెక్యూరిటీ సొల్యూషన్స్ కోసం ఎకో సిస్టమ్ వ్యవస్థను ఏర్పాటు చేసేందుకు... మా ప్రభుత్వం నిపుణులు,ఐటీ సంస్థలతో కలిసి పనిచేయడానికి, అన్ని రకాల వనరులు సమకూరుస్తోంది. మనం తెలంగాణను సెక్యూర్ బిజినెస్ హబ్ గా మార్చాలి. 1930 నంబర్ ను అందరికీ షేర్ చేయాలని ప్రతీ ఒక్కరినీ కోరుతున్నా..ఇది 24/7 సైబర్ హెల్ప్‌లైన్ పూర్తిస్థాయిలో పనిచేసే సైబర్ సెక్యూరిటీ బ్యూరో,పౌరులను రక్షించడానికి అంకితమైన సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ ఉన్న అతికొద్ది రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటి. మేం గత ఏడాది 7 కొత్త ప్రత్యేక సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్లను ప్రారంభించాం. ఈ సౌకర్యాలను ఏర్పాటు చేసిన డీజీపీ,సైబర్ బ్యూరో డైరెక్టర్‌ని ఈ సందర్భంగా నేను అభినందిస్తున్నా. ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నందుకుతెలంగాణ-సిఎస్బి బృందాన్ని అభినందిస్తున్నా. తెలంగాణను సైబర్ సేఫ్ స్టేట్ గా మార్చేందుకు మనమంతా కలిసి పని చేద్దాం...ఈకార్యక్రమంలో సీనియర్ ఐటీ శాఖ మాత్యులు దుదిళ్ళ శ్రీధర్ బాబు,డీజీపీ జితేందర్ సీనియర్ ఐపీఎస్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల ఫలాల శాతాన్ని పెంచండి

మొదటి పేజీ తరువాయి

అమలుపరుస్తూ ఎస్సీ మాదిగ తోపాటు మాదిగ ఉపకులాలకు తొమ్మిది శాతం, ఎస్సీ మాలలతో పాటు మాల ఉపకులాలకు ఐదు శాతం మిగతా ఉపకులాలు షెడ్యూల్ కులాలకు ఒక శాతం రిజర్వేషన్లను కేటాయిస్తూ కమిటీ తీర్మానించిన విధానాన్ని అసెంబ్లీలో ఆమోదించారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో 59 ఉపకులాలు కలిగిన ఎస్సీ జాతీయలకు కనీసం అత్యధికంగా 20శాతం అత్యల్పంగా 18 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ న్యాయం చేయాలని అసెంబ్లీలో వర్గీకరణ ఆమోదం పొందిన తదనంతరం పలు వినతి పత్రాలు వినతి పత్రాలతో కూడిన అభ్యంతరాలు ఏర్పడ్డాయన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికల ముందు తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్ పై 18 శాతం పెంచుకోవచ్చని హామీ ఇచ్చారన్నారు. ఏఐసిసి జాతీయ నాయకులు మల్లికార్జున ఖర్గే 20శాతం మేరకు పెంచుకోవచ్చని సూచించారన్నారు.కమిటీ సభ్యులు తెలంగాణ అధికారులు 15శాతం వరకు పెంచి సమన్యాయం చేయగా. 59 కులాలకు 2011 జనాభా లెక్కల ఆధారంగా 52 లక్షల 17వేల ,769 మంది జనాభా కలిగిన ఎస్సీలలో మాదిగ ఉపకులాల జనాభా సంఖ్య 62.748 శాతంలకు గాను 9.4122 శాతం రిజర్వేషన్స్ దక్కాల్సి ఉందన్నారు. మాల ఉపకులాల జనాభా లెక్కలు 33,963శాతం ఆధారంగా 5.09445 శాతం దక్కాల్సి ఉందన్నారు. మిగతా 3.5 శాతంలో ఎస్సీ ఉపకులాల షెడ్యూలు రిజర్వేషన్స్ పొందుకోవాల్సి ఉందన్నారు. దీన్ని బట్టి పోలిస్తే 13 సంవత్సరాల కాలంలో మాదిగ జనాభా సంఖ్య ఏకంగా 32 లక్షలకు పెరగడంతో అత్యధికంగా రిజర్వేషన్స్ లో నష్టపోయేవి మాదిగ సామాజిక వర్గమే అన్నారు.ఏఐసీసీ ప్రధాన నాయకులు రాహుల్ గాంధీ,ఖర్గే హామీ మేరకు ఎస్సీ రిజర్వేషన్స్ అమలు సవరణను 20 శాతానికి పెంచి ప్రభుత్వం న్యాయం చేయాలని కోరినారు.కనీసం 18 శాతం పెంచడం వల్లనైనా 11శాతం ఎస్సీ మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగే ఆస్కారం ఉందన్నారు.వర్గీకరణ అమలులో దొర్లిన చిన్న చిన్న లోపాలను సవరించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం ఎంతో శుభ పరిణామం అన్నారు. రానున్న కాలంలో వర్గీకరణ చట్టబద్ధతను అమలుపరిచే క్రమంలో 2024 జనాభా లెక్కల ఆధారంగా కనీసం మూడు నుండి ఐదు శాతం రిజర్వేషన్ల ఫలాలను ప్రభుత్వం అదనంగా పెంచుతూ ఏబీసీ వర్గీకరణ కులాలకు అన్ని విధాలుగా సమన్యాయం చేసి పాటించాలన్నారు. పోరాటాలకు ఫలితం సమన్యాయమైనప్పుడు సమిష్టిగా పోరాడి ప్రభుత్వాలతో కొట్లాడి ప్రాణ త్యాగాలు చేసుకున్న మాదిగ జాతికి జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లను అమలుపరచి ప్రభుత్వం చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు.సబ్ కమిటీ నిర్ధారించిన రిజర్వేషన్ల హక్కులను పున:సమీక్షించాలని ఇప్పటికే కమిటీ సభ్యులకు ఆధారాలతో కూడిన వినతి పత్రాలు ఆశావాహక వర్గాల నుండి చేరాయన్నారు.సీఎం రేవంత్ రెడ్డి తో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమావేశమై రెండు పేజీల వినతి పత్రాన్ని సమర్పించి సబ్ కమిటీకి సిఫారసు చేయించడంతోపాటు సమావేశంలో పలు ప్రధానమైన అంశాలను సీఎం దృష్టికి తీసుకెళ్తూ పరిష్కార మార్గాలను చూపాలని కోరినారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2011 గణాంకాలను పాటిస్తూ అప్పటి గెజిట్ ఆధారంగా లెక్కలను పరిశీలించి వర్గీకరణ అమలుపరచినట్లు సబ్ కమిటీ సభ్యులు అంగీకరించాలన్నారు. ప్రస్తుత లెక్కల ప్రకారం రిజర్వేషన్లను అమలుపరిచినా అమలు పరచకపోయినా 15 శాతం నుండి 18 గాని 20 గాని రిజర్వేషన్ల హక్కుల శాతాలకు పెంచి ఎస్సీ కుల వర్గీకరణను 100శాతం సమర్థవంతంగా నిర్వహించామని కాంగ్రెస్ ప్రభుత్వం ఘనంగా చెప్పుకుంటూ భారతదేశ చరిత్రలో తెలంగాణ రాష్ట్రం ఎస్సీ వర్గీకరణ అమలు అనేది చిరస్థాయిగా నిలిచిపోయే విధంగా వర్గీకరణ ఫలాలను ఎస్సీ వర్గీయులకు, ఉపకులాలకు సమన్యాయాన్ని చేసి వర్గీకరణ భద్రతను,వర్గీకరణ రక్షణను చట్టం రూపంలో అమలులోనికి తీసుకురావాలని కోరినారు. ప్రతి ఉద్యమానికి చారిత్రాత్మక విజయం దక్కినట్టుగానే 30 ఏళ్ల పోరాటాన్ని ముందుకు కొనసాగించడంలో మాదిగ సమాజం పడ్డ అనేక బాధల పట్ల ప్రభుత్వం కనికరం చూపడం ఓకేత్తైతే ప్రస్తుత జనాభా కు సరిసమానంగా రిజర్వేషన్లను అమలుపరచి న్యాయం చేసినట్లయితే ఉద్యమాలకు పోరాటాలకు,ప్రాణత్యాగాలకు విలువనిచ్చిన వాళ్ళు అవుతారన్నారు.59 ఎస్సీ కులాలలో వర్గీకరణ ఆటంకాలను సవరించే బాధ్యతను స్వీకరించిన మంత్రులను ప్రత్యేకంగా అభినందించాలన్నారు. ఆత్మవిశ్వాస గొప్పదైతే ఆశయం సునాయసంగ సాధ్యమవుతుందని అందులో భాగంగా ప్రాణత్యాగల విలువలు ఎస్సీ వర్గీకరణకు పునాదులు వేసాయన్న సంగతిని తెలంగాణ సమాజం ఎప్పటికీ మర్చిపోవద్దన్నారు. గత ప్రభుత్వాలన్ని వర్గీకరణను రాజకీయాలకు వాడుకొని గాలికి వదిలేయగా కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణను పకడ్బందీగా అమలుపరిచి తన నిజాయితీని చాటుకుందన్నారు. అమలులో పొందుపరిచిన అంశాల సవరణను తీర్చిదిద్ది అసెంబ్లీలో బయట సమావేశాలలో ప్రభుత్వ పెద్దలు సవరిస్తామని పలికిన మాటలను చట్టబద్ధత రూపంలో అమలుపరచాలని ప్రత్యేకంగా తెలిపారు.

## అనుబంధం

| కేటగిరి | గ్రూప్ పేరు | కులాల సంఖ్య | జనాభాలో శాతం (2011 జనాభా లెక్కల ప్రకారం) | సిఫారసు చేసిన రిజర్వేషన్ శాతం |
|---|---|---|---|---|
| గ్రూప్ - I | సామాజికంగా, ఆర్థికంగా మరియు విద్యాపరంగా అత్యంత వెనుకబడిన/ పట్టించుకోని షెడ్యూల్డ్ కులాలు | 15 | 3.288 | 1 |
| గ్రూప్ - II | మధ్యస్తంగా లబ్ధి పొందిన షెడ్యూల్డ్ కులాలు | 18 | 62.748 | 9 |
| గ్రూప్ - III | మెరుగైన ప్రయోజనం పొందిన షెడ్యూల్డ్ కులాలు | 26 | 33.963 | 5 |
| **మొత్తం** | | **59** | **100** | **15** |

**గ్రూప్ – I**

| వరుస సంఖ్య | కులం | కులం పేరు | జనాభా | మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం |
|---|---|---|---|---|
| 1 | 8 | బావురి | 127 | 0.002 |
| 2 | 9 | బేడా (బుడ్గ) జంగం | 1,11,710 | 2.141 |
| 3 | 12 | చచాటి | 125 | 0.002 |
| 4 | 17 | డక్కల్, డొక్కల్వార్ | 2558 | 0.049 |
| 5 | 27 | జగ్గలి | 2579 | 0.049 |
| 6 | 29 | కొలుపులవాండ్లు, పంబాడ, పంబండ, పంబాలా | 931 | 0.018 |
| 7 | 42 | మాంగ్ | 13260 | 0.254 |
| 8 | 43 | మాంగ్ గరోడి | 1392 | 0.027 |
| 9 | 44 | మన్నే | 29656 | 0.568 |
| 10 | 45 | మష్తి | 1246 | 0.024 |
| 11 | 46 | మాతంగి | 704 | 0.013 |
| 12 | 47 | మెహతర్ | 6973 | 0.134 |
| 13 | 49 | ముండాల | 212 | 0.004 |
| 14 | 55 | సంబన్ | 108 | 0.002 |
| 15 | 56 | సప్రు | 44 | 0.001 |
| **మొత్తం** | | | **171625** | **3.288** |

**గ్రూప్ – II**

| వరుస సంఖ్య | కులం | కులం పేరు | జనాభా | మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం |
|---|---|---|---|---|
| 1 | 5 | అరుంధతీయ | 107 | 0.002 |
| 2 | 10 | బైండ్ల | 13082 | 0.251 |
| 3 | 14 | చమర్, మోచి, ముచి, చమర్-రవిదాస్, చమర్-రోహిదాస్ | 17068 | 0.327 |
| 4 | 15 | చంబర్ | 632 | 0.012 |
| 5 | 16 | చండాల | 64 | 0.001 |
| 6 | 18 | దండాసి | 86 | 0.002 |
| 7 | 20 | డోమ్, డొంబరా, పైడి, పానో | 1926 | 0.037 |
| 8 | 21 | ఎల్లమ్మల్వార్, ఎల్లమ్మలవాండ్లు | 504 | 0.010 |
| 9 | 23 | గోడారి | 208 | 0.004 |
| 10 | 28 | జాంబువులు | 108 | 0.002 |
| 11 | 31 | మాదిగ | 3233642 | 61.967 |
| 12 | 32 | మాదిగ దాసు, మష్తీన్ | 1663 | 0.032 |
| 13 | 51 | పామిడి | 51 | 0.001 |
| 14 | 52 | పంచమ, పరియ | 63 | 0.001 |
| 15 | 54 | సమగర | 1046 | 0.020 |
| 16 | 57 | సింధోల్లు (చిందోల్లు) | 3872 | 0.074 |
| 17 | 58 | యాటల | 163 | 0.003 |
| 18 | 59 | వల్లువన్ | 92 | 0.002 |
| **మొత్తం** | | | **3274377** | **62.748** |

**గ్రూప్ – III**

| వరుస సంఖ్య | కులం | కులం పేరు | జనాభా | మొత్తం షెడ్యూల్డ్ కులాల జనాభాలో శాతం |
|---|---|---|---|---|
| 1 | 1 | ఆది ఆంధ్ర | 2289 | 0.044 |
| 2 | 2 | ఆది ద్రావిడ | 651 | 0.012 |
| 3 | 3 | అనాముక్ | 17 | 0.0003 |
| 4 | 4 | అరే మాల | 1992 | 0.038 |
| 5 | 6 | అర్వ మాల | 8398 | 0.161 |
| 6 | 7 | బారికి | 83 | 0.002 |
| 7 | 11 | బ్యాగర, బ్యాగరి | 9672 | 0.185 |
| 8 | 13 | చలవాడి | 160 | 0.003 |
| 9 | 19 | డోర్ | 2146 | 0.041 |
| 10 | 22 | ఘాసి, హడ్డి, రెల్లి, చాచండి | 84 | 0.002 |
| 11 | 24 | గోసంగి | 23351 | 0.447 |
| 12 | 25 | హోలేయా | 358 | 0.007 |
| 13 | 26 | హోలేయ దాసరి | 8482 | 0.163 |
| 14 | 30 | మాదాసి కురువ, మదారి కురువ | 3707 | 0.071 |
| 15 | 33 | మహర్ | 31938 | 0.612 |
| 16 | 34 | మాల, మాల అయ్యవార్ | 1527143 | 29.265 |
| 17 | 35 | మాల దాసరి | 6630 | 0.139 |
| 18 | 36 | మాల దాసు | 925 | 0.018 |
| 19 | 37 | మాల హన్నాయ్ | 37 | 0.001 |
| 20 | 38 | మాలజంగం | 3187 | 0.061 |
| 21 | 39 | మాల మస్టీ | 108 | 0.002 |
| 22 | 40 | మాలసాలే, నేతకాని | 133072 | 2.550 |
| 23 | 41 | మాల సన్యాసి | 162 | 0.003 |
| 24 | 48 | మిత అయ్యల్వార్ | 3118 | 0.060 |
| 25 | 50 | పాకి, మోటి, తోటి | 947 | 0.018 |
| 26 | 53 | రెల్లి | 3025 | 0.058 |
| **మొత్తం** | | | **1771682** | **33.963** |





# అధికారుల తీరుపై సీఎం ఆగ్రహం

**సీఎం సాహసం గొప్పది**
**ఉన్నతాధికారుల మార్పుకు రంగం సిద్ధం.?**
**ప్రజా సేవలో నిర్లక్ష్యమే సీఎంకు కోపం తెప్పించిందా?**
**కార్యాలయాలు కదలని కలెక్టర్లపై సీఎం గరం గరం**
**ప్రభుత్వ అధికారులు ప్రజలను పట్టించుకోవడం లేదు**
**ప్రభుత్వం సేవ చేస్తుంటే అధికారులు కాలయాపన చేస్తున్నారు**
**లక్షల్లో జీతం లగ్జరీ లైఫ్ ప్రజాసేవ పక్కదారి**
**అధికారుల బదిలీలకు రంగం సిద్ధమవుతుండడంతో రాష్ట్రమంతా ఒకటే గుబులు**
**మంత్రులారా పైరవీలు చేయకండి**
**డాక్టర్,బరిగెల శివ జై భీమ్ సంస్థల,చైర్మన్**

హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

కలెక్టర్ల కార్యాలయాల్లో కదలని ఫైల్లు,.... అక్రమ కేసుల నిర్వహణ బాధ్యతెవరిది... అనే ప్రధాన శీర్షికల ఆధారంగా జై భీమ్ పత్రిక ప్రభుత్వ ఉన్నత అధికారుల తీరును ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లగా.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ప్రభుత్వ ఉన్నత అధికారుల బదిలీలలో ఎప్పుడు లేనంత ఉలిక్కిపాటును ఒక్కసారిగా ఏర్పడడానికి ప్రధాన కారణం రెవెన్యూ శాఖ,పోలీస్ శాఖలో అధికారులు ఇస్తారాజ్యమైన పరిపాలన కొనసాగిస్తూ ప్రజాసేవకు విఘాతం కలిగిస్తున్నారని సుమారుగా 6 నెలల పాటు అబ్జర్వ్ చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి గుట్టు చప్పుడు కాకుండా అధికారుల బదిలీలకు రంగం సిద్ధం చేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం. ఏ ఉన్నతాధికారి ఐనా వృత్తి ధర్మంలో బాధ్యతను మరిచి సేవ చేస్తున్నామని ప్రభుత్వాన్ని నమ్మించడం ఎంతటి మోసమైనదో తెలంగాణ రాష్ట్ర ప్రజలు అలాంటి ఉన్నతాధికారులపై అసహాణం వ్యక్తం చేస్తుండడం ప్రస్తుత పరిస్థితులకు మూల కారణమైంది.కలెక్టర్లు పరిపాలన కాలంనంత ఏసీ గదులకు పరిమితం చేసుకొని కిందిస్థాయి అధికారులకు సూచనలు ఇస్తూ సమస్యల పరిష్కారాల విచారణలను కనుమరుగు చేస్తున్నారు.పోలీస్ శాఖలో పెరిగిపోయిన జీరో పిటిషన్ ఎఫ్ఐఆర్ నిబంధనలు సామాన్య ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వానికి మంచి పేరు రావడానికి ఎంతో కష్టపడి ఉన్నతాధికారులను నియమించుకోగా కొంతమంది రెవెన్యూ పోలీస్ ఉన్నతాధికారులు ప్రభుత్వంలో ప్రజల మేలుకొరకు పనిచేస్తున్నామని నటిస్తూ ఇటు ప్రజలను అటు ప్రభుత్వాన్ని మోసం చేస్తున్నారు. ప్రభుత్వ యంత్రాంగాలు సరిగా పనిచేస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని అందరికీ తెలిసిన విషయమే.ప్రభుత్వ ఉన్నతాధికారులకు స్వేచ్ఛనివ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ముందు వరుసలో నిలుస్తుంది.అలాంటప్పుడు రాష్ట్రంలో ప్రజాసేవకు కట్టుబడి ఉండకుండా నాయకుల మెప్పుకోసం పనిచేస్తున్న అధికారులను ఉన్నపాటుగా తప్పించడం కోసం సీఎం రేవంత్ రెడ్డి గట్టి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ప్రభుత్వంలో ప్రధాన శాఖలైన పోలీస్ రెవెన్యూ విద్యా వైద్య శాఖలలో విద్యాశాఖ ప్రతిభను మినహాయిస్తే మిగతా శాఖలలో సామాన్య ప్రజలకు ఎక్కువ శాతం న్యాయం జరగడం లేదని దాని ప్రభావం ప్రభుత్వం పైన పడటంతో అప్రమత్తమైన సీఎం రేవంత్ రెడ్డి తక్షణ చర్యల్లో భాగంగా అధికారులపై వేటు వేస్తూ బదిలీలు నిర్వహించాలని నిర్ణయించడం పట్ల తెలంగాణ సమాజం హర్షం, అభినందనలు వ్యక్తపరుస్తున్నారు. ప్రభుత్వానికి చెడు పేరుతెచ్చే విధంగా అధికారాన్ని అడ్డం పెట్టుకొని అసమర్ధంగా పరిపాలన కొనసాగించిన అధికారుల జాబితాలు లిస్టును ఇప్పటికే తయారు చేసుకున్నట్లు రహస్య సమాచారం. ప్రజల మేలును కోరుకోలేని ఉన్నతాధికారులు బదిలీ కాక తప్పదు అంటూ ప్రజల నుండి బలమైన వ్యతిరేక స్వరాలు ప్రభుత్వాన్ని బలపరుస్తున్నారు.ప్రజలకు మేలు చేయలేని అధికారులను తక్షణం బదిలీ చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం ప్రజల ఏదేమైనా సాహసవంతమైన నిర్ణయాలను తీసుకోవడంలో సందేహం లేకుండా రేవంత్ రెడ్డి చక్కని కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు . అనుభవ నిర్ణయాలను బలపరిచి అమలుపరచడంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేకడు. ఆయా ప్రభుత్వ ఉన్నత శాఖల అధికారులకు త్వరలో జరగబోయే బదిలీలతో మిగతా శాఖల అధికారులకు కనువిప్పు కలిగి ప్రజల పక్షాన నిలబడి ప్రభుత్వం తరఫున ప్రజా సేవ చేయాలని ఆశిద్దాం.



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

# ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలి

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి**
**విద్యుత్ వినియోగదారులకు నిరంతరాయంగా సరఫరా కొనసాగించాలి**
**రైతు భరోసా పై గ్రీవెన్స్ సెల్ ను జిల్లాలలో ఏర్పాటు చేయాలి**
**5 రోజులలో అదనపు భూ వివరాల నమోదు పోర్టల్ లో పూర్తి చేయాలి**
**ప్రతి నీటి చుక్కను వినియోగించుకొని చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందించాలి**
**వేసవిలో త్రాగు నీటి సరఫరా ఇబ్బందులు రాకుండా చర్యలు**
**ఎన్నికల కోడ్ తర్వాత రేషన్ కార్డుల పంపిణీకి సన్నద్ధం కావాలి**
**ప్రజలు పదే పదే రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదు**
**ప్రభుత్వ కార్యక్రమాల అమలు పై కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో సమీక్షించిన సిఎస్**

హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ప్రభుత్వ లక్ష్యాలను అధికారులు కట్టుదిట్టంగా అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి ప్రభుత్వ కార్యక్రమాల పై రాష్ట్రంలోని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య, వివిధ శాఖల అధికారులతో కలిసి పాల్గొన్నారు. త్రాగు నీటి సరఫరా, రబీ పంటలకు సాగు నీరు, డిమాండ్ కు అనుగుణంగా విద్యుత్ సరఫరా, రేషన్ కార్డుల దరఖాస్తుల ధ్రువీకరణ, రైతు భరోసా పథకాల అమలుపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సుదీర్ఘంగా చర్చించి కలెక్టర్లకు పలు సూచనలు జారీ చేశారు. విద్యుత్ పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ గత సంవత్సరం మార్చి నెలలో వచ్చిన అత్యధిక విద్యుత్ డిమాండ్ 15వేల 623 మెగా వాట్లు ప్రస్తుతం ఫిబ్రవరి మాసంలోనే వస్తుందని అన్నారు. 17 వేల మెగా వాట్ల పీక్ డిమాండ్ వచ్చిన సరఫరా చేసే విధంగా ఏర్పాట్లు జరిగాయని సీఎస్ తెలిపారు. వ్యవసాయం, గృహాలు, పరిశ్రమలకు నిరంతరాయ విద్యుత్ సరఫరా కొనసాగాలని, అవసరమైన మేర విద్యుత్తు అందుబాటులో ఉన్నందున ఎక్కడ ఎటువంటి లోటు రావడానికి వీలు లేదని సిఎస్ పేర్కొన్నారు. సబ్ స్టేషన్ వారిగా అదనపు విద్యుత్ పంపిణీ తట్టుకునేలా నూతన విద్యుత్ లైన్లు, ట్రాన్స్ ఫార్మర్ ల ఏర్పాటు పనులను ఫిబ్రవరి నెల వరకు పూర్తవుతున్నాయని సీఎస్ పేర్కొన్నారు. విద్యుత్ సరఫరా అంశంలో స్థానికంగా ఏవైనా ఇబ్బందులు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని, డిమాండ్ మేరకు విద్యుత్ సరఫరా లో ఇబ్బందులు ఉంటే వెంటనే తమ దృష్టికి తీసుకుని రావాలని సిఎస్ కలెక్టర్లకు సూచించారు. ఫీడర్ల వద్ద సమస్యతో గత సంవత్సరం కొన్ని ఇబ్బందులు ఎదుర య్యాయని,ఈ సంవత్సరం ఆ పరిస్థితి రాకుండా చూసుకోవాలని అన్నారు. విద్యుత్ సరఫరాలో సమస్యలు తలెత్తినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 1912కి తెలియజేయాలన్నారు. మిషన్ భగీరథ, పట్టణాలలో అమృత్ క్రింద చేపట్టిన త్రాగు నీటి స్కీం, ఇతర త్రాగు నీటి స్కీంలకు, ఆసుపత్రులకు, వ్యవసాయ ఫీడర్లకు నిరంతరాయ సరఫరా ఉండే విధంగా ప్రత్యేకంగా పరిరక్షించాలని అన్నారు. జిల్లా కలెక్టర్లు తమ పరిధిలోని సబ్ స్టేషన్లను ఆకస్మిక తనిఖీ చేస్తూ, అక్కడ పరిస్థితులను పరిశీలిస్తూ ఉండాలని సి ఎస్ అన్నారు. రైతు భరోసా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ వ్యవసాయ యోగ్యమైన భూమికి రైతు భరోసా పథకం అమలుకు ప్రభుత్వం నిర్ణయించిందని, ఇప్పటి వరకు 3 ఎకరాల వరకు రైతులకు ఎకరానికి 12 వేల రూపాయలు చొప్పున పెట్టుబడే సహాయం అందిందని, 63% పట్టాదారులు సహాయం పోందారని అన్నారు. ప్రజా పాలన గ్రామ సభలలో కొన్ని సర్వే నెంబర్ లలో కొంత మేర సాగు భూమి వ్యవసాయేతర భూమిగా నమోదైందని తమ దృష్టికి తీసుకుని వచ్చారని, నేడు వాటిని సరి చేసే అవకాశం రైతు భరోసా పోర్టల్ లో అందించామని అన్నారు. రైతు భరోసా పోర్టర్ లో మిగిలిన వ్యవసాయ భూముల నమోదు ప్రక్రియను జిల్లా కలెక్టర్లు 5 రోజులలో పూర్తి చేయాలని అన్నారు. రైతు భరోసా పై ఫిర్యాదులను పరిష్కరించేందుకు ఆ మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ విస్తరణ అధికారి పరిధిలో గ్రీవెన్స్ ఏర్పాటు చేయాలని, రైతుల నుంచి వచ్చే ప్రతి ఫిర్యాదును పరిశీలించి వాటి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సిఎస్ పేర్కొన్నారు. యాసంగి పంటకు అవసరమైన ఎరువులు సంపూర్ణంగా అందుబాటులో ఉన్నాయని, జిల్లాలలో ప్రతి మండలంలో అవసరమైన ఎరువుల స్టాక్ ఉండే విధంగా కలెక్టర్ పర్యవేక్షించాలని అన్నారు. జిల్లాలలో ఎక్కడైనా అవసరం ఉంటే వెంటనే సంప్రదించాలని, ఎక్కడైనా ప్యాక్ (పి.ఎ.సి.ఎస్) దగ్గర స్టాక్ లేకపోతే వెంటనే స్టాక్ అందించేలా చూడాలని అన్నారు. యాసంగి సాగు నీటి సరఫరా పై సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ ఆన్, ఆఫ్ విధానంలో చివరి ఆయకట్టు వరకు సాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని, నిర్దిష్ట ప్రణాళిక ప్రకారం సాగు నీరు రైతులకు అందాలని, ప్రతి నీటి చుక్కను వినియోగించుకోవాలని అన్నారు. ఎస్సారెస్పీ సాగు నీరు అందే కరీంనగర్, పెద్దపల్లి, వరంగల్ సూర్యాపేట, మహబూబాద్ జిల్లాలలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ వహించి రాబోయే మూడు వారాలపాటు అప్రమత్తంగా ఉంటూ పంటలు కాపాడేందుకు కృషి చేయాలని అన్నారు. వేసవి కాలంలో త్రాగునీటి సరఫరా పై సిఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ మిషన్ భగీరథ ద్వారా 25 వేల హాబిటేషన్స్ కు త్రాగు నీటి సరఫరా చేస్తున్నామని అన్నారు. రాబోయే వేసవి కాలంలో త్రాగునీటి ఇబ్బందులు ఎట్టి పరిస్థితుల్లో రావద్దని అన్నారు. మిషన్ భగీరథ గ్రిడ్ నీటి సరఫరా కోసం సోర్స్ వద్ద అవసరమైన నీటి నిల్వలు ఉండేలా నీటిపారుదల శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ చర్యలు తీసుకోవాలని అన్నారు. మిషన్ భగీరథ ఇబ్బందులు ఉన్న గ్రామాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని అన్నారు. గతంలో ఉన్న నీటి సరఫరా స్కీములు, పంప్ సెట్ ల ద్వారా నీటి సరఫరాకు చర్యలు చేపట్టాలని, అవసరమైతే ప్రైవేట్ బోర్లను అద్దెకు తీసుకొవాలని అన్నారు. జిల్లాలో నీటి సమస్యలు ఉన్న ప్రాంతాలను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని అన్నారు. రేషన్ కార్డు వెరిఫికేషన్ పై సీఎస్ శాంతి కుమారి సమీక్షిస్తూ ప్రజా పాలన అర్జీలు, గ్రామ సభలలో వచ్చిన దరఖాస్తులు, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులు అన్నింటిని పరిశీలించి రేషన్ కార్డులు జారీ ప్రక్రియ వేగవంతం చేయాలని అన్నారు. రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజలు మరొకసారి మీసేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని, ఆ దిశగా ప్రజలకు అవగాహన కల్పించాలని సిఎస్ తెలిపారు. ప్రస్తుతం ఎన్నికల కోడ్ లేని ఉమ్మడి రంగారెడ్డి, హైదరాబాద్, మహబూబ్ నగర్ జిల్లాలలో నూతన రేషన్ కార్డుల జారీ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తర్వాత మిగిలిన జిల్లాలో కొత్త కార్డుల జారీ చేయాలని అన్నారు. రేషన్ కార్డులో స్క్రూటినీ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని ప్రభుత్వం మార్గదర్శకాలు ప్రకారం అర్హులైన అందరికీ రేషన్ కార్డులు అందేలా చూడాలని సిఎస్ తెలిపారు. జిల్లాలలో ఉన్న రెసిడెన్షియల్ పాఠశాలలో సంక్షేమ హాస్టల్స్, కస్తూర్బా గాంధీ విద్యాలయాలను నిరంతరం తనిఖీ చేస్తూ అక్కడ విద్యార్థులకు అవసరమైన వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో తనిఖీలలో ఎదురయ్యే అనుభవాల పై నివేదిక అందించాలని సి ఎస్ తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ జిల్లాలో తాగునీటి సమస్య లేదని, సమ్మర్ యాక్షన్ ప్లాన్ లో భాగంగా చేతిపంపులను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని డివిజన్లకు ధర్మసాగర్ నుండి నీటి సరఫరాను చేయనున్నట్లు తెలిపారు. ప్రస్తుతం 24 నీటి ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నట్లు పేర్కొన్నారు. డివిజన్లలో అదనంగా 21 నీటి ట్యాంకర్ల ద్వారా సరఫరా చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలి

**జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

భద్రకాళి చెరువు పూడికతీత పనులను వేగవంతం చేయాలని సంబంధిత శాఖల అధికారులను హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశించారు. మంగళవారం భద్రకాళి చెరువు పూడికతీత పనులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. భద్రకాళి చెరువు పూడికతీత పనులు, మట్టి తరలింపు, తదితర విషయాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ చెరువు పూడికతీత పనులలో భాగంగా తీసిన మట్టిని ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తరలింపు జరగాలన్నారు. మట్టి తరలింపునకు వాహనాల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అంతర్గత రోడ్డు (అప్రోచ్ రోడ్డు)ను నిర్మించాలని సూచించారు. మట్టి తరలింపు సమయంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. పనులు జరుగుతున్న చోట్ల రాత్రి వేళలో విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయాలన్నారు. మట్టి తరలించే వాహనాల నమోదు కోసం జంక్షన్, చెక్ పోస్ట్ ను ఏర్పాటుచేసి రెవెన్యూ, పోలీస్, సాగునీటి పారుదల, మున్సిపల్ శాఖల సిబ్బందితో 24 గంటల పాటు పర్యవేక్షణ, తనిఖీ ఉండేటట్టు చూసుకోవాలన్నారు. పూడికతీత మట్టి కావాలనుకునేవారు క్యూబిక్ మీటర్ కు రూ. 72 చెల్లించి తీసుకోవచ్చునని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్, మున్సిపల్, కుడా, సాగునీటిపారుదల శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఆసక్తి కలిగిన విద్యార్థులు సాహస కార్యకలాపాలలో పాల్గొనండి

**జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి**



హన్మకొండ జిల్లా జై భీమ్ న్యూస్

ఆసక్తి కలిగిన విద్యార్థులు సాహస కార్యకలాపాల (అడ్వెంచర్ ఆక్టివిటీస్)లో పాల్గొనాలని జిల్లా సంక్షేమ అధికారి జె. జయంతి అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లాలోని తొమ్మిది కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాలకు చెందిన దాదాపు 400 మంది విద్యార్థినులకు ఈనెల 18 నుండి 21వ తేదీ వరకు ఫోర్టు వరంగల్ లోని ఏకశిలా పార్కులో సాహస కార్యకలాపాలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జయంతి మాట్లాడుతూ అడ్వెంచర్ యాక్టివిటీస్ కింద ఐదు(కయాకింగ్, వర్టికల్ ల్యాడర్ క్లయిమ్బింగ్, సింపుల్ సొల్యూషన్ టూ కాంప్లెక్స్ ప్రాబ్లెమ్స్, రాప్లింగ్) సాహస కార్యక్రమాలకు సంబంధించి శిక్షణనిస్తున్నట్లు తెలిపారు. కేజీబీవీల్లోని 9వ తరగతి చదువుతున్న విద్యార్థినులను ఎంపిక చేసి సాహస కార్యకలాపాలలో శిక్షణను ఇస్తున్నట్లు పేర్కొన్నారు. సాహస కార్యకలాపాల్లో పాల్గొనడం ద్వారా విద్యార్థినులలో మనోధైర్యం పెంపొందుతుందని అన్నారు. జీవితంలో ఎదురయ్యే సమస్యలను స్వయంగా పరిష్కరించుకునేందుకు ఇలాంటివి దోహదపడతాయని అన్నారు. తొలి రోజు నిర్వహించిన ఈ కార్యక్రమంలో కేజీబీవీ ధర్మసాగర్, వేలేరు, ఐనవోలు కు చెందిన 79 మంది విద్యార్థినులు పాల్గొన్నారు. అడ్వెంచర్ యాక్టివిటీస్ ట్రైనర్ అన్విత సాహస కృత్యాలను విద్యార్థినులకు శిక్షణనిచ్చారు. ఈ సాహస కార్యకలాపాలలో విద్యార్థినులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జీసీడీఓ సునీత, కేజీబీవీ ప్రత్యేక అధికారులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఖైదీలకు ఉపాధి కల్పన





**నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందించండం ప్రజలకు అందించడం**

**నూతన పెట్రోల్ బంకును ప్రారంభించిన డా సౌమ్య మిశ్రా ఐపిఎస్ జైలు శాఖ డైరెక్టర్ జనరల్**

**వరంగల్ జై భీమ్ క్రైమ్ న్యూస్**

కేంద్ర కారాగారం వరంగల్ మామునూరు ఆవరణంలో జైళ్ల శాఖ ఆధ్వర్యంలో స్థాపించబడిన నూతన పెట్రోల్ బంకు ముఖ్యఅతిథి డా. సౌమ్య మిశ్రా ఐపిఎస్ జైలు శాఖ డైరెక్టర్ జనరల్ చే ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ జైళ్ళ శాఖ డైరెక్టర్ జనరల్ మాట్లాడుతూ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పెట్రోల్ బంకులు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ ప్రజలకు అందజేస్తుందని, అట్టి బంకులలో విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పిస్తూ ఖైదీలలో సత్ప్రవర్తన తీసుకొని వస్తూ వారికి వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ, ఈ యొక్క జైళ్ల శాఖ ఆసరాగా నిలుస్తుందని, లాభా పేక్ష లేకుండా పెట్రోలు బంకులను నిర్వహించడం మా శాఖ యొక్క ముఖ్య ఉద్దేశమని డీజీ పేర్కొన్నారు. టి. కళాసాగర్, పర్యవేక్షణ అధికారి కేంద్రకారాగారము, వరంగల్, మామునూరు జైలు నందు ఎన్నో రకముల స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమములు చేపడుతున్నామని, నూతనంగా ప్రారంభించబడుతున్న ఈ పెట్రోల్ బంకు నందు 8మంది విడుదలైన ఖైదీలకు ఉపాధి కల్పించామని తెలియజేశారు. ఇట్టి కార్యక్రమానికి అతిథులుగా వరంగల్ రేంజ్ డీఐజీ ఎం.సంపత్, వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్, నితిన్ సీలుకర్, భారత్ పెట్రోలియం స్టేట్ హెడ్ (రిటైల్), తెలంగాణ హాజరయ్యారు, ఈ కార్యక్రమంలో భాగంగా మొదట వేద పండితులు ముఖ్య అతిథులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఐఏఎస్ మాట్లాడుతూ కస్టమర్లకు ఎలాంటి కల్తీ లేని నాణ్యమైన సేవలు అందించడమే కాకుండా ఖైదీలకు ఉపాధి కల్పిస్తున్న జైళ్ల శాఖ యొక్క పనితీరును ప్రశంసనీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, కేంద్ర కారాగారము వరంగల్ పర్యవేక్షణ అధికారి టి కళాసాగర్, ఉపపర్యవేక్షణ అధికారులు వెంకటేశ్వర స్వామి, ఎం.జ్యోతి, జైలరు కె.పూర్ణచందర్, డిప్యూటీ జైలర్లు కారాగార సిబ్బంది, ఎం. రమేష్ అడిషనల్ కమాండెంట్, ఫోర్త్ బెటాలియన్, బిశ్వరూప్ రాయ్, టెరిటరీ మేనేజర్ బిపిసిఎల్ వరంగల్ లు తదితరులు పాల్గొన్నారు.



# కేయూ భూములకు కబ్జాల్లో కళ్ళు చెదిరే నిజాలు

కలెక్టర్ వాగటి కరుణ నివేదికలు ఎక్కడ
గ్లోబల్ సర్వే రిపోర్ట్ ను మాయం చేసిన మోసగాళ్ళు ఎవరు
రెవెన్యూ అధికారులు యూనివర్సిటీ వైప భూకబ్జాదారులవైపా
తప్పుడు పత్రాలతో కోర్టును అవమాన పరుస్తున్న భూకబ్జాదారులు
కేయూ భూములకు వ్యతిరేకంగా నకిలీ పత్రాలు సృష్టించారని పోలీసులు చర్యలు చేపట్టారు
రెవెన్యూ అధికారులు రికార్డు ట్యాంపరింగ్ చేసి భూకబ్జాదారులకు సహకరించారు
కేయూ భూముల కబ్జాలపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి కఠినమైన శిక్షలకు ఆదేశించారు
సెత్వార్ రికార్డుల ఆధారంగా 0.38 గుంటల భూమికి 6.20 గుంటలకు పహానితోపాటు నకిలీ గెజిట్ సృష్టించారు
భూకబ్జాదారులకు నకిలీ పత్రాలు సృష్టించిన సహకరించిన ఎమ్మార్వోలను బొక్కులో వేయించి తొక్కాలి
ఏసీపి దేవేందర్ రెడ్డి చర్యలను కనుమరుగు చేస్తున్న మూర్ఖులెవరు
సర్వేనెంబర్ 393 ఎస్సీల భూమి
సర్వేనెంబర్ 413 కేయూ భూమి
పై రెండు సర్వే నెంబర్లు పాతవి కొత్తవంటూ ఎవరికి ఎవరు పుట్టారో ఆధార్ కార్డుల ఆధారాలను బయట పెట్టండి
పెద్ద న్యాయవాది పెద్దరికం కేయూ భూములను కబ్జాలపాలు చేస్తుంది
మీడియా సమక్షంలో సిట్టింగ్ జడ్జితో ఆధారాలను విచారించాలి
పలువెల్పుల భూముల కబ్జాలకు రెవెన్యూ అధికారులే బాధ్యులు
దాడులు చేయించారు భూములు కబ్జా చేస్తున్నారు
లేని సర్వే నెంబర్ను పుట్టించి కోట్ల కేసు వేశారు
నకిలీ పత్రాలను విచారించి రౌడీషీట్ నమోదు చేసిన కేసులు ఉత్తవేనా
న్యాయస్థానాలు తప్పుదారిలో నడుస్తున్నాయా నకిలీ పత్రాలు చలామనవుతున్నాయా
కొలిక్కిరాని కేయూ భూముల కేసు నకిలీ పత్రాల వైపే మొగ్గుచూపుతున్నాయి
కేయూ అధికారులు భూ కబ్జాదారులకు పూర్తిగా సహకరిస్తున్నారు
కలెక్టర్ సర్వే నివేదికను కేయూ రిజిస్ట్రార్ కార్యాలయంలో మాయం చేసింది ఎవడు
కబ్జాలకు సహకరించాలంటే గిన్ని మోసాలు చేయాలా
విజిలెన్స్ అధికారులు పలువెల్పుల భూముల పత్రాలను ఎందుకు పరిశీలించడం లేదు
రేవంత్ సార్ మీరు పూనుకోకపోతే కేయూ పలువేల్పుల భూములు హంఫర్ట్
యూనివర్సిటీ అధికారులను బెదిరిస్తున్న నకిలీ పత్రాదారుల న్యాయవాదులు తప్పుడు కేసులను వాదించడానికి సిగ్గుండాలి
ప్రజా క్షేత్రంలో ఆధారాలు నిరూపిస్తాం బహిరంగ చర్చకు రండి
జిల్లా కోర్టు ఆవరణంలో కేయూ భూముల కబ్జాలపై మీడియా సమావేశం నిర్వహించాలి
న్యాయవాది ముసుగులో న్యాయం తప్పుతున్న న్యాయస్థానం
కేయూ భూములను కాపాడాల్సినోళ్లు కబ్జాలపాలు చేస్తున్నారు
కేయూ భూముల కబ్జాలపై నేడు ప్రత్యేక కథనం.




## గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు తరలి వెళ్లిన గ్రామీణ వైద్యులు




**చౌటుప్పల్, (జై భీమ్‌న్యూస్) :**

గ్రామీణ వైద్యుల ఆత్మగౌరవ సభకు చౌటుప్పల మండల విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం మండల కమిటీ మరియు గ్రామీణ వైద్యులు సభకు తరలివెళ్ళినారు. ఈ యొక్క సభకు రాష్ట్ర నలుమూలల నుండి భారీ సంఖ్యలో గ్రామీణ వైద్యులు రావడం జరిగింది. వారి యొక్క సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం కూడా జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథులుగా తెలంగాణ రాష్ట్ర పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మరియు ఎమ్మెల్సీ కోదండరామ్ రావడం జరిగింది. గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలను గ్రామీణ వైద్యుల ప్రతినిధులు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోవడం జరిగింది. పిసిసి అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలను అన్ని కూడా ప్రభుత్వం ఆలోచిస్తుందని ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన విధంగా తప్పకుండా (ఆర్ఎంపీ) గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలకు పరిష్కారం కనుగొంటుందని తొందరలోనే మంచివార్త గ్రామీణ వైద్యులు వింటారని వారు అన్నారు. ప్రొఫెసర్ ఎమ్మెల్సీ కోదండరాం మాట్లాడుతూ గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలన్నిటిని కూడా కులకుశంగా ప్రభుత్వానికి అన్ని విషయాలు సభ ద్వారా విన్నవించడం జరిగింది. గ్రామీణ వైద్యుల యొక్క సమస్యలను తొందరగా పరిష్కరించాలని, గ్రామీణ వైద్యుల యొక్క వ్యవస్థ చాలా పెద్దదని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తొందరగా వారి యొక్క సమస్యలు పరిష్కరించి గ్రామీణ వైద్యులకు అండగా నిలబడి బ్రతుకు భరోసా కల్పించాలని వారు కోరారు కార్యక్రమంలో చౌటుప్పల్ మండల విజయ ధన్వంతరి గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు గట్టు సుధాకర్ ఉపాధ్యక్షులు మైలారం రాజు ప్రధాన కార్యదర్శి కొంగరి ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు నలపరాజు లింగయ్య గౌరవాధ్యక్షులు గంగాపురంసత్యనారాయణ నిమ్మల యాదగిరి సాతిరి శ్రీధర్ నరసింహా సుదర్శన్ రాజేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత నేతలతో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య సమావేశంలో పాల్గొన్న కృష్ణప్ప



**బెంగళూరు జై భీమ్ న్యూస్ :**

కర్ణాటక రాష్ట్ర బడ్జెట్ ప్రారంభమవుతున్న తరుణంలో బెంగళూరులోని విధానసౌద సమావేశ మందిరంలో దళిత నేతలతో బడ్జెట్‌కు ముందు జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రి సిద్ధరామయ్య హాజరయ్యారు. సిద్ధరామయ్య మాట్లాడుతూ నేను ముఖ్యమంత్రి అయిన తర్వాత అణగారిన, దళితుల డిమాండ్లను నిరంతరం నెరవేరుస్తున్నాను. దళితుల జనాభా ప్రకారం బడ్జెట్‌లో 24శాతం అభివృద్ధి నిధులు కేటాయించేలా మా ప్రభుత్వం చట్టం చేసింది. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కానీ, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కానీ ఈ చట్టాన్ని అమలు చేయలేదు. కోటి రూపాయల వరకు కాంట్రాక్టుల్లో దళిత వర్గాల కాంట్రాక్టర్లకు రిజర్వేషన్ తెచ్చింది మేమే. 2 కోట్లకు పొడిగించాలనే డిమాండ్‌ను కూడా పరిశీలిస్తాను. పదోన్నతిలో కూడా రిజర్వేషన్ తెచ్చింది మేమే, మేము పిటిసిఎల్ చట్టం చేసాము. కొత్త పారిశ్రామికవేత్తలకు మేము చాలా ప్రయోజనాలను అందించాము. యావత్ దేశానికే ఆదర్శంగా నిలిచేలా చట్టాలు, నియమాలు, నిబంధనలు రూపొందించిన రికార్డు మన ప్రభుత్వానికి ఉంది అని అన్నారు. ఈ సమావేశంలో భీమా సంఘటనే మహా కూటమి తరపున కనల్లి కృష్ణప్ప పాల్గొని బెంగళూరులోని మురికివాడల సమస్యలను ముఖ్యమంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు. ఈ సమావేశంలో దళిత సంఘాల నాయకులు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.


## కనిపించడం లేదు

మా నాన్నగారు 16.02.2025 ఉదయం 5:15 గంటలకు శ్రీ సాయి ప్యాలెస్ తిరుమలశెట్టి హళ్లి క్రాస్ దగ్గర నుండి కనిపించకుండా పోయారు మిత్రులు కనిపిస్తే మాకు కాల్ చేయండి.

పేరు: రంగప్ప చిరునామా:
సాదరమంగళ
కడుగోడి బెంగళూరు :
560067
9731615452.
9008687321
9113937036.
9972300325



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# సామాన్యుడి కారు ధరకు రెక్కలు..

## రేటు పెంచేసి షాక్ ఇచ్చిన కంపెనీ




దేశంలో అత్యధికంగా అమ్ముడవుతున్న కార్ల జాబితాలో మారుతీ సుజుకి కంపెనీ తయారు చేసిన వ్యాగన్ ఆర్ తప్పనిసరిగా ఉంటుంది. కొన్నేళ్లుగా ఆటో మార్కెట్ లో దీని విక్రయాలు స్థిరంగా జరుగుతున్నాయి. కాలానుగుణంగా ఈ కారులో వివిధ మార్పులను తీసుకువచ్చారు. మారుతీ సుజుకీ వ్యాగన్ ఆర్ పాత ధర కంటే దాదాపు రూ.15 వేలు పెంచింది. కాగా.. ఈ పెరుగుదల మోడల్, వేరియంట్ ఆధారంగా రూ.32,500 వరకూ ఉంటుంది. మారుతీ సుజుకి వ్యాగన్ ఆర్ నాలుగు వేరియంట్లు, తొమ్మిది రకాల విభిన్న రంగులలో అందుబాటులో ఉంది. 1.0 లీటర్, 1.2 లీటర్ నేచురల్లీ ఆస్పిరేటెడ్ పెట్రోలు ఇంజిన్లతో లభిస్తుంది. ట్రాన్స్ మిషన్ ఎంపిక ల్లో ఐదు స్పీడ్ మాన్యువల్ గేర్ బాక్స్, ఏఎంటీ ఏర్పాటు చేశారు. పెట్రోలు - సీఎన్ జీ ఇంధన వేరియంట్ ను కూడా మార్కెట్ లోకి తీసుకువచ్చారు. 1.0 లీటర్ పెట్రోలు మోటారు నుంచి 55.92 బీహెచ్పీ గరిష్ట శక్తి, 92.1 ఎన్ఎం అధిక టార్క్ విడుదల అవుతుంది. అలాగే 1.2 లీటర్ పెట్రోల్ ఇంజిన్ నుంచి 88.5 బీహెచ్పీ, 113 ఎన్ఎం టార్క్ ఉత్పత్తి అవుతుంది. ఇంజిన్ వేరియంట్లకు అనుగుణంగా లీటర్ కు సుమారు 24 నుంచి 25 కిలోమీటర్ల మైలేజీ అందిస్తుంది. మారుతీ సుజుకి వ్యాగర్ ఆర్ ధర రూ.15 వేల వరకూ పెరిగింది. వీఎక్స్ఐ 1.0 ఏజీఎస్, జెడ్ ఎక్స్ఐ 1.2 ఏజీఎస్, జెడ్ ఎక్స్ ప్లస్ 1.2 ఏజీఎస్, జెడ్ ఎక్స్ ఐ ప్లస్ ఏజీఎస్ డ్యూయల్ టోన్ వేరియంట్లకు ఈ పెరుగుదల వర్తిస్తుంది. మిగిలిన అన్ని రకాల వేరియంట్లకు రూ.పది వేల చొప్పున పెరుగుదల నెలకొంది. పెరిగిన ధరల ప్రకారం ఆ కార్ల ధరలు (ఎక్స్ ఫోరూమ్) ఇలా ఉన్నాయి. బేస్ వేరియంట్ (ఎల్ఎక్స్ఐ) రూ.5.64 లక్షలు, వీఎక్స్ఐ రూ.6.09 లక్షలు,జెడ్ ఎక్స్ఐ రూ.6.38 లక్షలు,ఎల్ఎక్స్ఐ సీఎన్జీ రూ.6.54 లక్షలు,వీఎక్స్ఐ ఏజీఎస్ రూ.6.59 లక్షలు,జెడ్ఎక్స్ఐ ప్లస్ రూ.6.85 లక్షలు,జెడ్ఎక్స్ఐ ఏజీఎస్ రూ.6.88 లక్షలు,ఎల్ఎక్స్ఐ సీఎన్జీ రూ.6.99 లక్షలు,జెడ్ఎక్స్ఐ ప్లస్ ఏజీఎస్ రూ.7.35 లక్షలు, మారుతీ వ్యాగన్ ఆర్ కు మార్కెట్లో మంచి డిమాండ్ ఉంది. అలాగే అనేక ప్రధాన కంపెనీల వాహనాలతో పోటీ పడుతోంది. వీటిలో మారుతీ సెలెరియా, ఎస్ ప్రెస్సో, రెనాల్డ్ క్విడ్, హ్యుందాయ్ గ్రాంట్ నియోస్ ఐ10 వంటి హ్యాచ్ బ్యాక్ కార్లు ఉన్నాయి. అలాగే టాటా పంచ్, నిస్సాన్ మాగ్నైట్, రెనాల్డ్ కిగర్ వంటి ఎస్ యూవీలతో కూడా పోటీ నెలకొంది. వాహనాల తయారీ ఖర్చులు పెరగడం, మార్కెట్ వ్యూహాలు తదితర అంశాలు ధరలను పెంచడానికి కారణమని చెప్పవచ్చు.

## భారీగా పెరుగుతున్న బంగారం దిగుమతులు..

బంగారం దిగుమతుల పెరుగుదల జనవరిలో దేశ వాణిజ్య లోటు (దిగుమతులు, ఎగుమతుల మధ్య వ్యత్యాసం) వి23 బిలియన్లకు చేరుకుంది. చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారం వినియోగదారు దేశం. దిగుమతులు ప్రధానంగా ఆభరణాల పరిశ్రమ అవసరాల కోసమే. జనవరిలో దేశంలో బంగారం దిగుమతులు 40.79 శాతం పెరిగి 2.68 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. దేశీయ డిమాండ్ పెరగడం వల్ల బంగారం దిగుమతులు పెరిగాయి. ఈ సమాచారం వాణిజ్య మంత్రిత్వ శాఖ డేటా నుండి అందింది. ఒక సంవత్సరం క్రితం జనవరి 2024లో బంగారం దిగుమతులు వి1.9 బిలియన్లు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఏప్రిల్-జనవరి కాలంలో బంగారం దిగుమతులు 32 శాతం పెరిగి 50 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. గత ఆర్థిక సంవత్సరం ఇదే కాలంలో ఇది 37.85 బిలియన్ డాలర్లుగా ఉంది. దిగుమతుల పెరుగుదల ఈ విలువైన లోహాన్ని సురక్షితమైన ఆస్తిగా పెట్టుబడిదారుల బలమైన విశ్వాసాన్ని కూడా సూచిస్తుంది. ప్రపంచ అనిశ్చితుల కారణంగా పెట్టుబడులను వైవిధ్యపరచడానికి బంగారంలో పెట్టుబడి పెట్టడం, బ్యాంకుల నుండి డిమాండ్, కస్టమ్ డ్యూటీ తగ్గింపు ఇతర కారణాలు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ ఏడాది ఇప్పటివరకు బంగారం ధర 11 శాతం పెరిగి 10 గ్రాములకు రూ.88,200కి చేరుకుంది. 2023-24లో భారతదేశ బంగారం దిగుమతులు 30 శాతం పెరిగి వి45.54 బిలియన్లకు చేరుకున్నాయి. బంగారం దిగుమతులు దేశ కరెంట్ అకౌంట్ లోటుపై ప్రభావం చూపుతాయి. బంగారం దిగుమతులలో స్విట్జర్లాండ్ అతిపెద్ద వనరుగా ఉంది. దీని వాటా దాదాపు 40 శాతం. దీని తర్వాత యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (16 శాతం కంటే ఎక్కువ), దక్షిణాఫ్రికా (సుమారు 10 శాతం) ఉన్నాయి. దేశం మొత్తం దిగుమతుల్లో ఈ విలువైన లోహం వాటా ఐదు శాతం కంటే ఎక్కువ. బంగారం దిగుమతుల పెరుగుదల జనవరిలో దేశ వాణిజ్య లోటు (దిగుమతులు, ఎగుమతుల మధ్య వ్యత్యాసం) వి23 బిలియన్లకు చేరుకుంది. చైనా తర్వాత భారతదేశం ప్రపంచంలో రెండవ అతిపెద్ద బంగారం వినియోగదారు దేశం. దిగుమతులు ప్రధానంగా ఆభరణాల పరిశ్రమ అవసరాల కోసమే. గత నెలలో రత్నాలు, ఆభరణాల ఎగుమతులు వార్షిక ప్రాతిపదికన 15.95 శాతం పెరిగి దాదాపు 3 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. జనవరిలో దేశంలో వెండి దిగుమతులు 82.84 శాతం పెరిగి 883.2 మిలియన్ డాలర్లకు చేరుకున్నాయి.




## ఎల్ఐసి నుంచి మరో అద్భుతమైన పెన్షన్ స్కీమ్..




ప్రభుత్వ రంగ ఎల్ఐసి నికర ప్రీమియం ఆదాయం తాజా మూడవ త్రైమాసికంలో 9% తగ్గి రూ.1.07 లక్షల కోట్లకు చేరుకుంది. దీనికి సింగిల్ ప్రీమియం వసూళ్లలో 24% తగ్గుదల, మొదటి సంవత్సరం ప్రీమియం వసూళ్లలో 14% క్షీణత కారణమైంది. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా తన కొత్త ప్లాన్ ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్‌ను ప్రారంభించినట్లు అధికారికంగా ప్రకటించింది. ఇది ఫిబ్రవరి 18, 2025 నుండి ఇది అందుబాటులో ఉంటుంది. 'స్మార్ట్ పెన్షన్' ప్లాన్ అనేది 'నాన్-పార్టిసిపేటింగ్, నాన్-లింక్డ్, ఇండివిజువల్/గ్రూప్, సేవింగ్స్, ఇమ్మీడియట్ యాన్యుటీ ప్లాన్. ఎల్ఐసీ స్మార్ట్ పెన్షన్ ప్లాన్, భారతదేశంలో పెన్షన్, పదవి విరమణ పొదుపు మార్కెట్‌లో గా×జ నాయకత్వ స్థానాన్ని మరింత బలపరిచే అవకాశం ఉంది. జనాభా పెరుగుతుండగా, వారు తమ ఆర్థిక భవిష్యత్తును భద్రపరచుకోడానికి మార్గాలను అన్వేషిస్తున్నారు. అందులో పెన్షన్ ప్రోగ్రాములు ఒక ముఖ్యమైన భాగంగా మారుతున్నాయి. దీని గురించి మరిన్ని వివరాలు అందించనున్నాము.డ్రాప్ డౌన్ జాబితా నుండి తగిన డాక్యుమెంట్ రకాన్ని ఎంచుకోవడం ద్వారా ధృవీకరణ కోసం మీ పత్రాలను స్కాన్ చేసి అప్‌డేట్ చేయండి. ఆ తర్వాత మీకు సర్వీస్ రిక్వెస్ట్ నంబర్ వస్తుంది. ఈ నంబర్‌తో మీరు ఈ పోర్టల్ నుండి అప్‌డేట్ స్థితిని తెలుసుకోవచ్చు. ప్రభుత్వ రంగ ఎల్ఐసి నికర ప్రీమియం ఆదాయం తాజా మూడవ త్రైమాసికంలో 9% తగ్గి రూ.1.07 లక్షల కోట్లకు చేరుకుంది. దీనికి సింగిల్ ప్రీమియం వసూళ్లలో 24% తగ్గుదల, మొదటి సంవత్సరం ప్రీమియం వసూళ్లలో 14% క్షీణత కారణమైంది. డిసెంబర్ త్రైమాసికంలో ఉద్యోగుల పరిహారం, సంక్షేమ ఖర్చులు దాదాపు మూడింట ఒక వంతు తగ్గడంతో ఎల్ఐసీ ఇప్పటికీ పన్ను తర్వాత లాభంలో 17% పెరుగుదల రూ. 11,056 కోట్లను నమోదు చేసింది.

## భారీ విస్తరణపై మాజిల్లానిక్ క్లౌడ్ దృష్టి




టెక్నాలజీ కంపెనీ మాజిల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ఇ-సర్వైలెన్స్, స్కానలిటిక్స్, వీడియో అనలిటిక్స్, డీప్‌టెక్ సొల్యూషన్స్ సహా డ్రోన్ టెక్నాలజీలో భారీ విస్తరణపై దృష్టి కేంద్రీకరిస్తోన్నట్లు తెలిపింది. ఇందుకోసం దీర్ఘకాలిక వృద్ధి కోసం ఎఐలోని అవకాశాలను అందిపుచ్చుకోవాలని నిర్దేశించుకున్నట్లు వెల్లడించింది. కొత్తగా దేశీయంగా 200కిలోల సరుకును మోసకెళ్లగలిగే కార్గో డ్రోన్‌ను ఆవిష్కరించినట్లు మాజిల్లానిక్ క్లౌడ్ లిమిటెడ్ ఎండి, గ్లోబల్ సిఇఒ జోసెఫ్ సుధీర్ తుమ్మ తెలిపారు. తమ స్కాన్‌డ్రోన్ కంపెనీ ఈ అత్యంత శక్తివంతమైన కార్గోమ్యాక్స్ 200 కెహెచ్‌సిఇ సైన్యం అవసరాలను కూడా తీర్చనుందని.. ఇప్పటికే భారత సైన్యంతో ఒప్పందం కుదర్చుకున్నట్లు ఆయన వెల్లడించారు. సోమవారం హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సుధీర్ తుమ్మ మాట్లాడుతూ.. ముఖ్యంగా ఎఐ ఆధారిత ఉత్పత్తులపై ప్రధాన దృష్టి కేంద్రీకరిస్తున్నామన్నారు. అధునాతన డ్రోన్ టెక్నాలజీలో అగ్రగామిగా తన స్థానాన్ని పటిష్టం చేసుకోవడంతో పాటుగా అమెరికా, యూరప్, ఆసియా మార్కెట్లకు కార్యకలాపాలను విస్తరించాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. వచ్చే కొద్ది నెలల్లో రూ.200 కోట్లతో కొత్త కంపెనీని స్వాధీనం చేసుకునే ప్రయత్నంలో ఉన్నామన్నారు. 2025-26కు గాను స్వాధీనాల కోసం రూ.400-500 కోట్ల నిధులు వ్యయం చేయనున్నామన్నారు. ప్రస్తుతం తమ గ్రూపులోని ఐదు సంస్థల్లో 1600 మంది ఉద్యోగులు పని చేస్తున్నారని అన్నారు. 2027 నాటికి సిబ్బంది సంఖ్యను 5వేల సంఖ్యకు చేర్చాలని నిర్దేశించుకున్నామన్నారు. ఆ సంస్థ సిఎఫ్ఒ సంజరు చౌవన్ మాట్లాడుతూ.. 2024 డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో 15 శాతం వృద్ధితో రూ.151 కోట్ల రెవెన్యూ.. 30 శాతం వృద్ధితో రూ.29.2 కోట్ల నికర లాభాలను సాధించామన్నారు. వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26లో రెవెన్యూలో 50 శాతం వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. ఏరియల్ లాజిస్టిక్స్‌కి సంబంధించి డ్రోన్స్ రంగంలో ఉన్న అపార అవకాశాలను అందిపుచ్చుకుంటామని స్కాన్‌డ్రోన్ సిఇఒ అర్జున్ నాయక్ తెలిపారు.

## ఇండియాలో జాబ్ ఓపెనింగ్స్ ప్రకటించిన టెస్లా!



అమెరికాకు చెందిన ప్రముఖ టెస్లా కంపెనీ ఇండియాలో ఉద్యోగ నియామకాలు చేపట్టింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ అయిన టెస్లా.. ఎప్పట్నుంచో ఇండియన్ మార్కెట్‌లోకి ప్రవేశించాలని చూస్తోంది. కానీ, కొన్ని ట్యాక్స్‌ల సమస్యల కారణంగా ఇంత కాలం భారత్‌లోకి టెస్లా రాక సాధ్యం కాలేదు. కానీ, తాజాగా అమెరికా పర్యటనకు వెళ్లిన మోదీతో, ఎలాన్ మస్క్ భేటీ అయ్యారు. ఈ భేటీ తర్వాత ఉద్యోగ ప్రకటన రావడం ఆసక్తికరంగా మారింది. ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌కు చెందిన టెస్లా కంపెనీ ఇండియాలో ఉద్యోగ నియామకాలు చేపట్టింది. పలు పోస్టులకు ఇప్పటికే నోటిఫికేషన్ కూడా రిలీజ్ చేసింది. ప్రపంచంలోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల తయారీ సంస్థ అయిన టెస్లా.. ఎప్పట్నుంచో ఇండియన్ మార్కెట్‌లోకి ప్రవేశించాలని చూస్తోంది. కానీ, కొన్ని ట్యాక్స్‌ల సమస్యల కారణంగా ఇంత కాలం భారత్‌లోకి టెస్లా రాక సాధ్యం కాలేదు. కానీ, తాజాగా అమెరికా పర్యటనకు వెళ్లిన మోదీతో, ఎలాన్ మస్క్ భేటీ అయ్యారు. ఈ భేటీ తర్వాత టెస్లా ఇండియాలో జాబ్ ఓపెనింగ్స్ ప్రకటించడంతో ఇక ఇండియన్ మార్కెట్‌లోకి టెస్లా రాకకు అన్ని అడ్డంకులు తొలగిపోయినట్లు అర్థం చేసుకోవచ్చు. అయితే టెస్లా తొలుత తన కార్యకలాపాలను మొదట ముంబై, ఢిల్లీలో ప్రారంభించనుంది. టెస్లా తన లింక్డ్ఇన్ పేజీలో కస్టమర్ ఫేసింగ్ పోస్టులతో పాటు బ్యాక్ ఎండ్ పోస్టులకు సంబంధించి 13 పోస్టులు ప్రకటించింది.

అయితే భారతదేశంలో ఎలక్ట్రిక్ కార్లపై అధిక దిగుమతి సుంకాలు ఉన్నందున టెస్లా ఇండియన్ మార్కెట్‌లోకి గతంలో ప్రవేశించలేదు. అయితే 40 వేల అమెరికన్ డాలర్ల కంటే ఎక్కువ ఖరీదైన కార్లపై ప్రైమరీ కస్టమ్స్ సుంకాన్ని 110 శాతం నుండి 70 శాతానికి తగ్గించడంతో భారత మార్కెట్‌లోకి టెస్లా రంగప్రవేశానికి సిద్ధమైంది. 2070 నాటికి జీరో డీ-కార్బనైజేషన్ సాధించాలని ఇండియా లక్ష్యంగా పెట్టుకున్న విషయం తెలిసిందే. అందులో భాగంగా సుంకాన్ని తగ్గించింది. ఇండియాలో ఎలక్ట్రిక్ కార్లకు డిమాండ్ పెరగడంతో అన్ని కంపెనీలు ఇండియన్ మార్కెట్‌పై ఫోకస్ పెట్టాయి. దేశీయ తయారీలో కనీసం రూ.41.5 బిలియన్లు(500 మిలియన్ డాలర్లు) పెట్టుబడి పెట్టే తయారీదారులకు జులపై దిగుమతి సుంకాలను తగ్గించింది భారత ప్రభుత్వం. ఇది కూడా టెస్లా ఇండియన్ మార్కెట్‌లో ఎంటర్ అవ్వడానికి కారణమైందని చెప్పుకోవచ్చు. ఇండియాలో పెట్టుబడి, వ్యాపార కార్యకలాపాల కోసం టెస్లా అధినేత మస్క్ ఏప్రిల్ 2024 లో భారతదేశానికి రావాల్సి ఉంది. కానీ, టెస్లా కంపెనీలో అమెరికాలో ఉద్యోగుల తొలగింపులు, కార్ల రీకాల్‌ల కారణంగా మస్క్ పర్యటన వాయిదా పడింది.

## మార్చిలో టీసీఎస్‌లో శాలరీ పెంపు

భారత్‌లో అతిపెద్ద ఐటీ రంగ సంస్థ టీసీఎస్ ఉద్యోగుల శాలరీలు పెంచేందుకు రెడీ అయ్యింది. మార్చిలో జీతాల్లో పెంపు ఉంటుందని తెలుస్తోంది. ఈ మేరకు ఏప్రిల్ నుంచి ఉద్యోగులు పెరిగిన జీతాలు అందుకోనున్నారు. అయితే, శాలరీ పెంపు ఈ మారు 4 నుంచి 8 శాతం మధ్య ఉంటుందని సమాచారం. "శాలరీ పెంపు సమాచారం మాకు అందింది. ఈ సారి 4 - 8 శాతం మధ్య ఉంటుందని తెలిపారు. ఈసారి శాలరీ పెంపు తక్కువగానే ఉందని చెప్పకతప్పదు" అని ఓ ఉద్యోగి జాతీయ మీడియాకు తెలిపారు. 2022 ఆర్థిక సంవత్సరంలో టీసీఎస్ ఉద్యోగుల శాలరీలు సగటున 10.5 శాతం మేర పెరిగాయి. కానీ గత ఆర్థిక సంవత్సరంలో మాత్రం ఇది 7-9 శాతానికి పడిపోయింది. ఇక భారతీయ టాప్ ఐటీ కంపెనీలు అన్నింటిలో ఈసారి జీతాల పెంపు ఓమోస్తరు స్థాయిలోనే ఉండనుంది. ప్రపంచవ్యాప్తంగా ఆర్థికరంగంలో ఒడిదుడుకులు భారతీయ ఐటీ రంగంపై పడటమే ఇందుకు కారణమని విశ్లేషకులు చెబుతున్నారు. కొవిడ్ సంక్షోభ సమయంలో భారతీయ ఐటీ ఉద్యోగులు అత్యధిక స్థాయిలో శాలరీల పెంపు పొందిన విషయం తెలిసిందే. మరోవైపు, భారత్‌లో రెండో అతిపెద్ద ఐటీ సంస్థ ఇన్ఫోసిస్ శాలరీ పెంపునకు సంబంధించి ఫిబ్రవరి చివరికల్లా ఉద్యోగులకు సమాచారం ఇవ్వనుంది. ఇన్ఫోసిస్‌లో శాలరీ పెంపు 5 నుంచి 8 శాతం వరకూ ఉండొచ్చని అంచనా. ఇక టీసీఎస్‌లో ప్రస్తుతం ఆరు లక్షల పైచిలుకు ఉద్యోగులు ఉన్నారు. ఈ మార్చి నెలాఖరు కల్లా మరో 40 వేల మంది ఫ్రెషర్లను నియమించుకునేందుకు టీసీఎస్ యోచిస్తోంది. 2026 ఆర్థిక సంవత్సరంలో ఇంతకంటే ఎక్కువ మందిని నియమించుకోవాలని టార్గెట్ పెట్టుకుంది. ఇక టీసీఎస్‌లో శాలరీ పెంపు, వేరియబుల్ పేఔట్ చెల్లింపులు ఉద్యోగుల రిటర్న్ టూ ఆఫీస్ లింక్ చేసినట్టు కూడా తెలుస్తోంది. రిటర్న్ టూ ఆఫీస్ విధానాన్ని కంపెనీ 2024 మొదట్లో ప్రవేశపెట్టింది.



# హైదరాబాద్‌లో 9 మ్యాచ్‌లు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపిఎల్) సీజన్18కి సంబంధించిన షెడ్యూల్ విడుదల అయిన సంగతి తెలిసిందే. మార్చి 22న ఆరంభమయ్యే ఈ మెగా టోర్నీ మే 25న కోల్‌కతాలో జరిగే ఫైనల్‌తో ముగుస్తోంది. లీగ్ దశలో మొత్తం 70 మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. దీంతో పాటు క్వాలిఫయర్ వన్, టుతో పాటు ఎలిమినేటర్, ఫైనల్ మ్యాచ్‌లు కూడా ఉన్నాయి. ఇక ఈ సీజన్‌లో హైదరాబాద్‌లోని ఉప్పల్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంలో ఏకంగా 9 మ్యాచ్‌లు జరుగనున్నాయి. ఏడు లీగ్ మ్యాచ్‌లతో పాటు రెండు నాకౌట్ మ్యాచ్‌లకు హైదరాబాద్ ఆతిథ్యం ఇవ్వనుంది. మార్చి 23న ఉప్పల్‌లో జరిగే తొలి మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్‌తో హైదరాబాద్ తలపడుతుంది. మధ్యాహ్నం 3.30 గంటల నుంచి ఈ మ్యాచ్ జరుగనుంది. ఇక మార్చి 27న లక్నోతో హైదరాబాద్ పోరు జరుగుతుంది. ఏప్రిల్ 6న గుజరాత్ టైటాన్స్‌తో హైదరాబాద్ ఆడుతుంది. ఇక ఏప్రిల్ 12న ఉప్పల్‌లో జరిగే మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్‌తో సన్‌రైజర్స్ పోటీ పడుతుంది. ఇక బలమైన ముంబై ఇండియన్స్‌తో పోరు ఏప్రిల్ 23న జరుగుతుంది. ఈ మ్యాచ్‌కు ఉప్పల్ స్టేడియం ఆతిథ్యం ఇవ్వనుంది. మే 5న జరిగే మ్యాచ్‌లో ఢిల్లీ క్యాపిటల్స్‌తో హైదరాబాద్ తలపడుతుంది. ఇక పటిష్టమైన కోల్‌కతా నైట్‌రైడర్స్‌తో మే 10న ఆడుతుంది. ఇలా లీగ్ దశలో ఏడు మ్యాచ్‌లను హెూం గ్రౌండ్ హైదరాబాద్‌లో ఆడుతుంది. దీంతో పాటు ప్లేఆఫ్‌లో జరిగే రెండు మ్యాచ్‌లకు కూడా ఉప్పల్ వేదకగా నిలువనుంది. మే 20న ఉప్పల్‌లో క్వాలిఫయర్1 పోరు జరుగనుంది. అంతేగాక ఎలిమినేటర్ మ్యాచ్‌కు కూడా హైదరాబాద్ ఆతిథ్యం ఇస్తోంది. ఈ మ్యాచ్ మే 21న ఉప్పల్‌లో నిర్వహిస్తారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన విశాఖపట్నంలో కూడా ఐపిఎల్‌లో భాగంగా రెండు మ్యాచ్‌లను నిర్వహిస్తున్నారు. ఢిల్లీ క్యాపిటల్స్ తన హెూం గ్రౌండ్‌లలో విశాఖపట్నం స్టేడియాన్ని కూడా ఎంచుకుంది. మార్చి 24న ఢిల్లీ తన తొలి మ్యాచ్‌ను విశాఖలో ఆడనుంది. ఈ మ్యాచ్‌లో లక్నో సూపర్‌జెయింట్స్‌తో ఢిల్లీ తలపడుతుంది. ఇక మార్చి 30న విశాఖలో హైదరాబాద్‌ను ఎదుర్కొంటుంది. ఈ రెండు మ్యాచ్‌లను కలుపుకుంటే తెలుగు రాష్ట్రాల్లో రికార్డు స్థాయిలో 11 ఐపిఎల్ జరుగనుండడం విశేషం. కాగా, హైదరాబాద్‌లో జరిగే ప్రతి మ్యాచ్‌కు అభిమానుల నుంచి అనూహ్యం లభించడం అనవాయితీగా వస్తోంది. మ్యాచ్‌ను చూసేందుకు క్రికెట్ ప్రేమికులు ఎంతో ఆసక్తి చూపిస్తారు. ప్రతి సీజన్‌లో ఐపిఎల్ కోసం ఎంతో అతృతతో ఎదురు చూస్తారు. ఈసారి రికార్డు స్థాయిలో 9 మ్యాచ్‌లు జరుగుతుండడంతో అభిమానుల ఆనందానికి అవధులు లేకుండా పోయింది. ఇక హైదరాబాద్ క్రికెట్ సంఘం కూడా ఐపిఎల్ కోసం భారీ ఏర్పాట్లు చేస్తోంది. షెడ్యూల్ విడుదల కావడంతో త్వరలోనే ఏర్పాట్లు ప్రారంభించాలని హెచ్‌సిఎ అధికారులు భావిస్తున్నారు. ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా మెగా టోర్నమెంట్‌ను నిర్వహించాలనే లక్ష్యంతో హైదరాబాద్ క్రికెట్ సంఘం ఉంది.



# జోరుగా.. హుషారుగా టీమిండియా సాధన



ప్రతిష్ఠాత్మకమైన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీ వన్డే టోర్నమెంట్‌కు బుధవారం తెరలేవ నుంది. పాకిస్థాన్ ఆతిథ్యం ఇస్తున్న ఈ మెగా టోర్నమెంట్‌లో 8 జట్లు తమ అదృష్టాన్ని పరీక్షించుకోనున్నాయి. అయితే భారత్ తన మ్యాచ్‌లను యుఎఇలోని దుబాయిలో ఆడనుంది. చిరకాల ప్రత్యర్థులు భారత్, పాకిస్థాన్‌లు ఒకే గ్రూపులో ఉన్నాయి. అంతేగాక న్యూజిలాండ్, బంగ్లాదేశ్‌లకు కూడా గ్రూప్‌ఎలో చోటు దక్కింది. భారత్ తన తొలి మ్యాచ్‌ను గురువారం బంగ్లాదేశ్‌తో ఆడనుంది. దాయాదుల మధ్య ఫిబ్రవరి 23న పోరు జరుగనుంది. ఇక భారత్ తన చివరి లీగ్ మ్యాచ్‌ను మార్చి 2న న్యూజిలాండ్‌తో ఆడుతుంది. కాగా, టోర్నమెంట్ కోసం టీమిండియా ఇప్పటికే దుబాయి చేరుకుంది. ఆదివారం సాధన ప్రారంభించింది. ఇక సోమవారం కూడా దుబాయి స్టేడియంలో టీమిండియా ఆటగాళ్లు ముమ్మర సాధన చేశారు. ఒకవైపు ప్రాక్టీస్ చేస్తూనే సందడి సందడిగా గడిపారు. ఈ మెగా టోర్నమెంట్‌కు టీమిండియా ప్రత్యేక ఆకర్షణగా మారింది. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, శుభ్‌మన్ గిల్, హార్దిక్ పాండ్య, మహ్మద్ షమి, కెఎల్ రాహుల్, రవీంద్ర జడేజా వంటి ప్రపంచ స్థాయి ఆటగాళ్లు టీమిండియాలో ఉన్నారు. కొంతకాలంగా పేలవమైన ప్రదర్శనతో నిరాశ పరుస్తున్న భారత్ ఈ టోర్నమెంట్‌లో మెరుగైన ప్రదర్శన చేయాలనే పట్టుదలతో ఉంది. దీని కోసం సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా ప్రతి ఆటగాడు సాధనలో చెమటోడ్చుతున్నాడు.

# మా జట్టుకు అంత సీన్ లేదు



పాకిస్థాన్ క్రికెట్ జట్టుపై ఆ దేశ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ సంచలన వ్యాఖ్యలు చేశారు. మరో రెండు రోజుల్లో ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 19వ తేదీన పాకిస్థాన్, న్యూజిలాండ్ మధ్య తొలి మ్యాచ్ జరుగనుంది. అయితే ఈ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ పాకిస్థాన్ తమకు తాము హాట్ ఫేవరేట్‌గా భావిస్తుంటే.. అక్మల్ మాత్రం తనకు నమ్మకం లేదు అని అంటున్నారు. “1996 తర్వాత పాకిస్థాన్‌కు ఓ ఐసిసి టోర్నమెంట్‌కు ఆతిథ్యం ఇచ్చే అవకాశం వచ్చింది. ఇది దేశం మొత్తం గర్వపడే అద్భుతమైన క్షణం. ఇది విజయవంతంగా నిర్వహిస్తే.. భవిష్యత్తులో మరిన్ని ఐసిసి టోర్నమెంట్‌లు నిర్వహించే అవకాశం లభిస్తుంది. ఇక ఛాంపియన్స్ ట్రోఫీని ఎవరు గెలుస్తారనేది ఇప్పుడే చెప్పలేం. పాకిస్థాన్‌కు మాత్రం అవకాశాలు చాలా తక్కువే ఉన్నాయి. స్పిన్నర్లు, బ్యాట్స్‌మెన్ విభాగాల్లో లోపాలు ఉన్నాయి. జట్టును మరింత పటిష్టంగా ఎంపిక చేయాల్సింది. నాకు తెలిసి భారత్, న్యూజిలాండ్, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా సెమీస్‌కు వస్తాయి. ఒకవేళ పాకిస్థాన్ వస్తే.. అదే గ్రేట్ అచీవ్‌మెంట్” అని అక్మల్ అన్నారు.

# టీమిండియా జెర్సీపై పాక్ పేరు..

**అభిమానులు తీవ్ర ఆగ్రహం**

పాకిస్థాన్, దుబాయ్‌లో ప్రారంభం కానున్న ఛాంపియన్స్ ట్రోఫీలో మొత్తం ఎనిమిది జట్లూ కొత్త జెర్సీలతో కనిపించనున్నాయి. టోర్నీ కోసం భారత క్రికెట్ జట్టు సోమవారం తన కొత్త జెర్సీని విడుదల చేసింది. భారత కెప్టెన్ రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, అర్ష్‌దీప్ సింగ్ ఈ కొత్త జెర్సీతో కనిపించారు. అయితే కొత్త జెర్సీలో అందరి దృష్టిని ఆకర్షించింది ఆతిథ్య దేశం పాకిస్థాన్ పేరు. నిజానికి ప్రతి ఐసీసీ టోర్నీలో అన్ని జట్ల జెర్సీలపై ఆతిథ్య దేశం పేరు రాసి ఉంటుంది. టోర్నీ అధికారిక లోగోగా పాకిస్థాన్ పేరు ఉన్న జెర్సీని భారత్ ధరించదని గతంలో ఊహాగానాలు వచ్చాయి. అయితే దీజజ× సెక్రటరీ దేవ్‌జిత్ సైకియా తర్వాత భారత జట్టు ×జజ మార్గదర్శకాలను అనుసరిస్తుందని ధృవీకరించారు. భారత్ జెర్సీపై పాకిస్థాన్ పేరు ముద్రించడం ఇటీవలి కాలంలో ఇదే తొలిసారి. ఇంతకుముందు టీం ఇండియా రెండేళ్ల క్రితం పాకిస్థాన్ వేదికగా జరిగిన ఆసియా కప్‌ను ఆడింది. అక్కడ ఆతిథ్య జట్టు పేరు కూడా రెండు జట్ల జెర్సీపై లేదు. భారత్ కొత్త జెర్సీపై పాకిస్థాన్ పేరు రావడంతో భారత అభిమానులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఛాంపియన్స్ ట్రోఫీ కోసం టీమిండియాను పాకిస్థాన్‌కు పంపేందుకు భారత ప్రభుత్వం బీసీసీఐకి అనుమతి ఇవ్వలేదని మనకు తెలిసిందే. దీని తరువాత టోర్నమెంట్ హైబ్రిడ్ మోడల్‌లో నిర్వహించేందుకు పాక్ క్రికెట్ బోర్డు ముందుకొచ్చింది. దీంతో టీమిండియా దుబాయ్‌లో అన్ని గ్రూప్ గేమ్‌లను ఆడాలి. నాకౌట్‌కు అర్హత సాధిస్తే మిగిలిన మ్యాచ్‌లు కూడా దుబాయ్ ఇంటర్నేషనల్ స్టేడియంలోనే జరుగుతాయి. ఇప్పటికే టీమిండియా.. పాక్ వెళ్లేది లేదని బీసీసీఐ తేల్చిచెప్పడంతో హైబ్రిడ్ మోడల్‌కు ఐసీసీ ఓటు వేసింది. పాకిస్థాన్ సైతం భారత్‌లో జరిగే మ్యాచ్‌లన్నింటిని హైబ్రిడ్ మోడల్‌లోనే ఆడనుంది. రేపట్నుంచి ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ 2025 మొదలు కానుంది. టీమిండియా ఫిబ్రవరి 20న తొలి మ్యాచ్ ఆడనుండగా.. పాక్‌తో ఫిబ్రవరి 23న తలపడనుంది.




# భారత్ వర్సెస్ పాక్..

**టికెట్ ధర తెలిస్తే షాక్..!**

ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫి మరో రెండు రోజుల్లో ప్రారంభం కానుంది. ఈ ప్రతిష్టాత్మక ట్రోఫిని సొంతం చేసుకొనేందుకు ఎనిమిది జట్లు పోటీ పడుతున్నాయి. ఎనిమిది సంవత్సరాల విరామం తర్వాత జరుగుతున్న ఈ టోర్నమెంట్‌కి పాకిస్థాన్ అతిథ్యమిస్తుంది. అయితే టోర్నమెంట్‌లో ఉన్న మిగితా జట్ల కన్న భారత్ పాకిస్థాన్ మధ్య జరిగే మ్యాచ్‌పై అంచనాలు తారాస్థాయిలో ఉన్నాయి. ఈ మ్యాచ్ కోసం కోట్లాది మంది అభిమానులు ఎదురుచూస్తున్నారు. ఫిబ్రవరి 23న జరిగే ఈ హెూరాహెూరి పోరును లైవ్‌లో చూసేందుకు అభిమానులు ఎగబడుతున్నారు. దీంతో మ్యాచ్‌కి ఉన్న క్రేజ్‌ను బ్లాక్ మార్కెట్లు క్యాష్ చేసుకుంటున్నాయి. ఛాంపియన్స్ ట్రోఫీ మ్యాచ్‌లను పాకిస్థాన్‌లో ఆడమని భారత్ తేల్చి చెప్పడంతో ఆ మ్యాచ్‌లను దుబాయ్ వేదికగా నిర్వహిస్తున్నారు. ఇప్పటికే భారత జట్టు దుబాయ్ చేరుకొని అక్కడ ప్రాక్టీస్ ప్రారంభించింది. అయితే ఈ మ్యాచ్ చూసేందుకు ఐసిసి ఒక్కో టికెట్ ధర 5వేల దిర్హామ్(దాదాపు లక్ష, 20వేల రూపాయిలు) గా నిర్ణయించింది. మ్యాచ్ చూసేందుకు టికెట్లు నేరుగా దొరకటి వాళ్లు బ్లాక్ మార్కెట్‌ను ఆశ్రయించక తప్పడం లేదు. దీంతో ఇదే అదునుగా భావించి ఒక్కో టికెట్‌ను బ్లాక్ మార్కెట్‌లో దాదాపు రూ. 4 లక్షలకు విక్రయిస్తున్నారు. ఇందుకు సంబంధించిన స్క్రీన్‌షాట్లు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.



# పశ్చిమాసియాకు జెలెన్‌స్కీ..

**శాంతిచర్చల సన్నాహాల జోరు**

వాషింగ్టన్ : ఉక్రెయిన్ -రష్యా మధ్య యుద్ధాన్ని ముగించడానికి ట్రంప్ చేస్తున్న ప్రయత్నాలు జోరందుకున్నాయి. సౌదీ అరేబియాలో శాంతి చర్చలు జరపనున్నట్టు ఆయన ప్రకటించారు. తాజాగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ పశ్చిమాసియా పర్యటనలో భాగంగా ఆదివారం అర్ధరాత్రి దాటాక యూఏఈకు చేరుకున్నారు. భారీ మానవీయ సహాయ కార్యక్రమం నిమిత్తం తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు. మరోవైపు కొన్ని రోజుల్లో అమెరికారష్యామధ్య సౌదీ అరేబియాలో ఉక్రెయిన్‌పై శాంతి చర్చలు జరగనున్నాయి. ఈమేరకు అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో , పశ్చిమాసియా ప్రతినిధి స్టీవ్ విట్‌కోఫ్, జాతీయ భద్రతా సలహాదారు మైక్‌వాల్జ్ సౌదీకి ప్రయాణమయ్యారు. ఇక ఉక్రెయిన్ లేకుండానే ఈ చర్చలు చేపట్టడంపై అమెరికా మిత్రదేశాల నుంచి అసంతృప్తులు రావడంతో ట్రంప్ స్పందించారు. యుద్ధాన్ని ముగించే ఏ చర్చలోనైనా జెలెన్‌స్కీ భాగస్వామి అవుతారని ట్రంప్ వివరణ ఇచ్చారు. చాలా తొందరలో రష్యా అధినేతతో తాను భేటీ కానున్నట్టు చెప్పారు. ఆయన ఫ్లోరిడా లోని డెటోనా రేసులో పాల్గొన్న సందర్భంగా ఈ వ్యాఖ్యలు చేశారు. మరోవైపు అమెరికారష్యా చర్చలకు దూరంగా జరిగిన బ్రిటన్ మాత్రం భిన్నమైన ప్రకటన చేసింది. అవసరమైతే ఉక్రెయిన్‌లో తమ సేనలు బరిలోకి దిగుతాయని బ్రిటన్ ప్రధాని స్టార్మర్ పేర్కొన్నారు. ఐరోపా దేశాల అత్యవసర సమావేశానికి ముందు ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. “ ఇది ఉక్రెయిన్ భవిష్యత్తుకు సంబంధించిన ప్రశ్న మాత్రమే కాదు, ఐరోపా ఉనికికి కీలకమైంది. సుదీర్ఘకాలం ఉక్రెయిన్‌లో శాంతి, సురక్షితను కాపాడటం చాలా ముఖ్యం ” అని పేర్కొన్నారు.



# పాకిస్థాన్ దిగజారినా.. హుందాగా బదులిచ్చిన టీమిండియా!

టీమిండియా తమ తొలి మ్యాచ్‌ను ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో దుబాయ్ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో ఆడనుంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు టీమిండియా తమ ఛాంపియన్స్ ట్రోఫీ జెర్సీని ఆవిష్కరించింది. భారత ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రిషభ్ పంత్, కేఎల్ రాహుల్, హార్దిక్ పాండ్యా కొత్త జెర్సీల్లో తళుక్కున మెరిసిపోతున్నారు. ఇంగ్లండ్ తో ఇటీవలె ముగిసిన మూడు వన్డేల సిరీస్‌లో టీమిండియా ధరించిన జెర్సీనే ఛాంపియన్స్ ట్రోఫీలోనూ ధరించబోతుంది. జెర్సీపై ఛాంపియన్స్ ట్రోఫీ లోగోతో కొత్త జెర్సీని విడుదల చేశారు. అలాగే ఐసీసీ ప్రధాన టోర్నీల్లో జెర్సీపై కేవలం దేశం పేరు మాత్రమే ఉంటుంది స్పాన్సర్ పేరును తొలగిస్తారనే విషయం తెలిసిందే. సో అది కూడా చేశారు. అయితే టీమిండియా జెర్సీపై హెూస్టింగ్ కంట్రీగా ఉన్న పాకిస్థాన్ పేరు ఉండదంటూ గతంలో చర్చలు జరిగాయి. కానీ, టీమిండియా ఆటగాళ్లు ధరించిన ఛాంపియన్స్ ట్రోఫీ జెర్సీలో ఛాంపియన్స్ ట్రోఫీలోగో కింద పాకిస్థాన్ పేరు కూడా ఉంచారు. దీంతో.. భారత్ చాలా హుందాగా వ్యవహరించిందని క్రికెట్ అభిమానులు అంటున్నారు. ఈ విషయంలో పాకిస్థాన్ దిగజారినా.. ఇండియా అలా చేయలేదని అంటున్నారు. అందుకే ఓ కారణం ఉంది. అదేంటంటే.. పాకిస్థాన్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ జరిగే స్టేడియాలపై ఈ టోర్నీలో పాల్గొంటున్న అన్ని దేశాల జెండాలు ఉంచారు. కానీ, ఒక్క భారత జాతీయ జెండాను ఉంచలేదు. లాహెూర్‌లోని గడాఫీ క్రికెట్ స్టేడియంపై భారత జాతీయ పతాకం లేదంటూ కొన్ని వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. అలాగే తొలి మ్యాచ్ జరగబోతున్న కరాచీ స్టేడియంలో కూడా భారత జెండాను ఏర్పాటు చేయలేదు. దీనిపై పాక్ క్రికెట్ బోర్డ్ స్పందిస్తూ.. రూల్స్ ప్రకారం ఐసీసీ ఫ్లాగ్, హోస్టింగ్ కంట్రీ ఫ్లాగ్‌తో పాటు ఆ స్టేడియంలో మ్యాచ్ ఆడే రెండు దేశాల జెండాలు ఉంచితే చాలాని అందుకే కరాచీ స్టేడియంపై ఐసీసీ ఫ్లాగ్, పాకిస్థాన్, న్యూజిలాండ్ ఫ్లాగ్ పెట్టినట్లు చెప్పారు. కానీ, గడాఫీ స్టేడియంపై మాత్రం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్, ఇంగ్లండ్, సౌతాఫ్రికా దేశాల జాతీయ జెండాలు ఏర్పాటు చేశారు. అక్కడ దేశాల జెండాలు పెట్టి భారత జెండా ఎందుకు పెట్టలేదో మాత్రం పీసీబీ చెప్పలేదు. దీంతో కావాలనే కుళ్లుతో భారత జాతీయ జెండాను ఏర్పాటు చేయలేదనే విమర్శలు వస్తున్నాయి. ఇండియా, పాక్‌కు వెళ్లలేదు కాబట్టి జెండా పెట్టలేదని కొందరు అంటున్నారు, మరి ఇండియా మ్యాచ్‌లు పాక్‌లో ఆడట్లేదు, అలాగని జెర్సీపై పాక్ పేరు తొలగించలేదు. ఒక వేళ పాక్ పేరు లేకుండా ఆడినా టీమిండియాను ఆపేవాడు ప్రపంచంలోనే లేడు. అయినా కూడా బీసీసీఐ ఎంతో హుందాగా వ్యవహరించిందని క్రికెట్ ఫ్యాన్స్ అంటున్నారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE
సమస్యలపై సమరంగా Jai Bheem TV STRUGGLE FOR JUSTICE సామాన్యుడి ఆయుధంగా

# ఆర్థికచిక్కుల్లో సమంత వెబ్ సిరీస్?



రెండేళ్ల క్రితం ఖుషి చేసిన తర్వాత మళ్ళీ స్క్రీన్ మీద సమంత దర్శనం జరగలేదు. ఆఫర్లు వస్తున్నాయి కానీ కథలు వినడం దగ్గరే ఆగిపోతోంది. స్వంత ప్రొడక్షన్ లో మా ఇంటి బంగారం ప్రకటించిన సామ్ అది ఏ దశలో ఉందో ఎలాంటి అప్డేట్స్ ఇవ్వకుండా దాచి పెడుతోంది. ఇటీవలే వచ్చిన అమెజాన్ ప్రైమ్ వెబ్ సిరీస్ సిటాడెల్ హనీ బన్నీకి ఫ్యామిలీ మ్యాన్ రేంజ్ లో స్పందన రాకపోవడం కొంత నిరాశ పరిచినా ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న మరో సిరీస్ రక్త్ బ్రమండ్ మీద భారీ అంచనాలు నెలకొన్నాయి. తుంబాడ్ సృష్టికర్త క్రియేషన్ కావడంతో నెట్ ఫ్లిక్స్ కనివిని ఎరుగని బడ్జెట్ దీని మీద ఖర్చు పెడుతోంది. లేటెస్ట్ ట్విస్ట్ ఏంటంటే రక్త్ బ్రమండ్ కి చిన్న బ్రేక్ పడిందట. కారణం ఆశ్చర్యం కలిగించే విధంగా ఉంది. సెప్టెంబర్ 2024 లో షూటింగ్ మొదలుపెట్టిన రక్త్ బ్రమండ్ ఇంకా కీలక దశకు చేరుకోకుండానే యాభై శాతం బడ్జెట్ ఖర్చైపోవడం చూసి టీమ్ షాక్ తిందట. కోట్ల రూపాయల స్కామ్ జరిగిందని, దాని వెనుక ఒక ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ ఉన్నాడని గుర్తించి విచారణ చేసే పనిలో పడింది. నెట్ ఫ్లిక్స్, డి2ఆర్ సంయుక్త నిర్మాణంలో రూపొందుతున్న ఈ హారర్ ఫాంటసీ ఇప్పటిదాకా కేవలం 26 రోజులు మాత్రమే చిత్రీకరణ జరుపుకుంది. ఇంకా బోలెడు బాలన్స్ ఉంది. ఆడిటింగ్ లో పైన చెప్పిన గుట్టు బయటపడిందని ముంబై టాక్. ఈ సిరీస్ ని రాజ్ అండ్ డీకే పర్యవేక్షిస్తున్నారు. దర్శకుడు రహి అనిల్ బర్వే సెట్స్ లో అప్పటికప్పుడు చేస్తున్న మార్పులు చేర్పుల వల్ల కూడా నిర్మాణ వ్యయం పెరుగుతోందట. ఎంత ఖర్చు పెట్టడానికైనా నెట్ ఫ్లిక్స్ సిద్ధంగా ఉన్నప్పటికీ కనిపించని స్థాయిలో దుబారా అయ్యిందని యూనిట్ గుసగుస.

## జననాయకుడు వస్తే ఇబ్బందే



తలపతి విజయ్ రాజకీయ ప్రవేశానికి ముందు చివరి సినిమాగా విపరీతమైన ప్రచారానికి నోచుకున్న జన నాయగన్ (జన నాయకుడు) షూటింగ్ అయితే వేగంగా జరుపుకుంటోంది కానీ విడుదల విషయంలో నిర్మాతలు తొందరపాటు ప్రదర్శించడం లేదు. కోలీవుడ్ లోనే కాదు ఇతర భాషల్లోనూ అంత సులభంగా చెరిగిపోని రికార్డులు దక్కేలా సరైన డేట్ కోసం ప్లాన్ చేస్తున్నారు. ఆ స్థాయిలో వసూళ్లు రావాలంటే తమిళంలో పొంగల్ సీజన్ చాలా కీలకం. యావరేజ్ మూవీస్ సైతం మతిపోగొట్టే కలెక్షన్లు రాబట్టిన దాఖలాలు ఎన్నో ఉన్నాయి. సో 2026 సంక్రాంతికి జన నాయకుడు వచ్చే సూచనలు ఎక్కువ. అయితే మనకేం ఇబ్బందనే పాయింట్ కు వద్దాం. వచ్చే ఏడాది పండక్కు తెలుగులో అఫీషియల్ గా ఆ సీజన్ లాక్ చేసుకునే దిశగా చూస్తున్న సినిమాల్లో మొదటిది జూనియర్ ఎన్టీఆర్ – ప్రశాంత్ నీల్ కాంబో. మైత్రి మూవీ మేకర్స్ అనౌన్స్ మెంట్ కూడా ఎప్పుడో ఇచ్చింది. దీన్ని ప్యాన్ ఇండియా రేంజ్ లో పెద్ద ఎత్తున మార్కెట్ చేస్తారు. కానీ విజయ్ వల్ల తమిళనాడు, కేరళలో కొంత ప్రతికూల ప్రభావం ఎదురు చూడాల్సి ఉంటుంది. ఇంకా షూటింగే మొదలుకాని చిరంజీవి – అనిల్ రావిపూడి వచ్చేది కూడా అప్పుడే. ఇది రీజనల్ క్యాటగిరీ కాబట్టి టెన్షన్ లేకపోయినా పక్కరాష్ట్రాల్లో తారక్ కు వచ్చే సమస్య చిరుకి మొదలవుతుంది. ఒకవేళ వీటిలో ఏదైనా వాయిదా పడే పరిస్థితి వస్తే ప్రభాస్ ఫౌజీ లేదా రామ్ చరణ్ 16 వచ్చే అవకాశాలను కొట్టి పారేయలేం. జన నాయకుడుని నిర్మిస్తున్న కెవిఎన్ ప్రొడక్షన్స్ చేతిలో యష్ టాక్సిక్ ఉంది.

## ఒక్క సినిమాతో లెవెలే మారిపోయింది

గత శుక్రవారం మంచి అంచనాల మధ్య విడుదలైన హిందీ సినిమా.. చావా. లెజెండరీ కింగ్ ఛత్రపతి శివాజీ తనయుడు శంబాజీ మహరాజ్ జీవిత కథ ఆధారంగా తెరకెక్కిన చిత్రమిది. ఈ సినిమా ప్రోమోలన్నీ బాగున్నప్పటికీ.. విక్కీ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టి తీసిన భారీ చిత్రం బాక్సాఫీస్ దగ్గర ఏమాత్రం వర్కవుట్ అవుతుందో అన్న సందేహాలు ట్రేడ్ వర్గాల్లో వ్యక్తమయ్యాయి. అందులోనూ అన్ సీజన్ అయిన ఫిబ్రవరిలో 'చావా' ప్రేక్షకులను ఆశించిన స్థాయిలో థియేటర్లకు రప్పించగలగా అన్న అనుమానాలూ కలిగాయి. కానీ 'చావా' బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేస్తోంది. తొలి వారాంతంలో వంద కోట్లకు పైగా వసూళ్లు కొల్లగొట్టింది. బాలీవుడ్లో పెద్ద పెద్ద స్టార్ల సినిమాలకు కూడా ఓపెనింగ్స్ పడిపోతుండగా.. విక్కీ చిత్రానికి తొలి వీకెండ్లో ఏ రోజూ 30 కోట్లకు తక్కువ కాకుండా వసూళ్లు రావడం ట్రేడ్ వర్గాలను ఆశ్చర్యానికి గురి చేసింది. సినిమాలో కంటెంట్‌కు తోడు.. విక్కీ స్టార్ పవర్ ఈ సినిమాకు బాగానే కలిసొస్తోంది.గత కొన్నేళ్ల నుంచి మంచి మంచి సినిమాలు, అదిరిపోయే పెర్ఫామెన్సులతో విక్కీ ప్రేక్షకాదరణ పెంచుకుంటూ వస్తున్నాడు. 'సర్దార్ ఉద్ధమ్ సింగ్', 'శ్యామ్ బహద్దూర్' లాంటి చిత్రాల్లో విక్కీ నటనకు హిందీ ఆడియన్స్ ఫిదా అయిపోయారు. ఇప్పుడు 'చావా'లో శంబాజీ మహరాజ్ పాత్రలో తన స్క్రీన్ ప్రెజెన్స్, యాక్టింగ్ వేరే లెవెల్ అని చెప్పాలి. 'చావా' థియేటర్లలో ప్రేక్షకుల భావోద్వేగాలు, స్టాండింగ్ ఒవేషన్లు చూస్తుంటే ఈ సినిమా, విక్కీ పెర్ఫామెన్స్ వారిని ఎంతగా కదిలిస్తున్నాయో అర్థమవుతుంది. విక్కీ పెర్ఫామెన్స్‌కు సంబంధించి కొన్ని వీడియో క్లిప్స్ కూడా సోషల్ మీడియాలో తెగ తిరుగుతున్నాయి. ఇప్పటికే మంచి నటుడిగా గుర్తింపు సంపాదించినప్పటికీ.. శంబాజీ పాత్రలో వీరత్వాన్ని, రౌద్ర రసాన్ని, భావోద్వేగాలను విక్కీ పండించిన తీరు అద్భుతం అనే చెప్పాలి.



## విచిత్రమైన వివాదంలో ఏఆర్ రెహమాన్

తమిళ లెజెండరీ మ్యుజీషియన్ ఏఆర్ రెహమాన్.. బాలీవుడ్లోనూ ఎన్నో భారీ మ్యూజికల్ హిట్స్ ఇచ్చాడు. ఒక దశలో ఇండియాలో నంబర్ వన్ మ్యూజిక్ డైరెక్టర్‌గా ఉన్నాడు రెహమాన్. హిందీలో 'తాళ్' మొదలుకుని ఎన్నో అద్భుతాలు చేశాడు. బాలీవుడ్లో ఏ భారీ చిత్రం మొదలవుతోందన్నా, దర్శక నిర్మాతలు రెహమాన్ వైపే చూసేవాళ్లు ఒకప్పుడు. ఐతే గత దశాబ్ద కాలంలో రెహమాన్ జోరు బాగా తగ్గింది. ఆయన తన స్థాయికి తగ్గ సంగీతం ఇవ్వట్లేదని అభిమానులు కూడా ఫీలవుతున్నారు. ఇలాంటి టైంలో 'చావా' లాంటి భారీ చిత్రానికి రెహమాన్ మ్యూజిక్ చేశాడు. గత శుక్రవారమే విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ దగ్గర అద్భుతాలు చేస్తోంది. ఇప్పటికే వంద కోట్లకు పైగా వసూళ్లు రాబట్టి.. వీక్ డేస్‌లో కూడా స్ట్రాంగ్‌గా కొనసాగుతోంది. ఐతే ఈ సినిమాకు సంబంధించి అన్ని అంశాల మీదా ప్రశంసలు కురుస్తున్నాయి కానీ.. రెహమాన్ సంగీతం గురించి మాత్రం మిశ్రమ స్పందన వస్తోంది.'చావా' సినిమాకు తెర మీద అక్షయ్ ఖన్నా విలన్ అయితే.. తెర వెనుక మాత్రం రెహమానే పెద్ద విలన్ అంటూ నెటిజన్లు కామెంట్లు చేస్తున్నారు. ఈ సినిమాకు రెహమాన్ సరైన పాటలు, నేపథ్య సంగీతం ఇవ్వలేదని నెటిజన్లు చాలామంది మండి పడుతున్నారు. ముఖ్యంగా బ్యాగ్రౌండ్ స్కోర్ విషయంలో తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. చారిత్ర నేపథ్యం ఉన్న సినిమాలకు సరిపడే సౌండ్ ఇవ్వకుండా.. మోడర్న్ ఇన్‌స్ట్రుమెంట్స్ వాటి సన్నివేశాల బలాన్ని తగ్గించాడని రెహమాన్‌ను విమర్శిస్తున్నారు. కొందరు ఒక అడుగు ముందుకు వేసి.. దీనికి మతం రంగు కూడా జోడిస్తున్నారు. ఇది ముస్లిం రాజులను చెడుగా చూపిస్తూ, హిందూ సంస్కృతిని హైలైట్ చేసిన సినిమా కావడంతో రెహమాన్‌కు అది రుచించక.. సినిమాకు మొక్కుబడిగా, బ్యాడ్ మ్యూజిక్ ఇచ్చాడని.. ఈ చిత్రానికి రెహమాన్‌ను సంగీత దర్శకుడిగా ఎంచుకోవడమే టీం చేసిన తప్పు అని కూడా వ్యాఖ్యానాలు చేస్తున్నారు.



## ప్రభాస్ ఫౌజీలో మహారాణి ఎవరు?



సీతారామం తర్వాత దర్శకుడు హను రాఘవపూడి రూపొందిస్తున్న ఫౌజీ (ప్రచారంలో ఉన్న టైటిల్) శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. హైదరాబాద్ అల్యూమినియం ఫ్యాక్టరీలో వేసిన సెట్స్ తో పాటు వివిధ లొకేషన్లలో నాన్ స్టాప్ చిత్రీకరణ చేస్తున్నారు. ది రాజా సాబ్ కు బ్రేక్ ఇచ్చి మరీ స్పీడ్ పెంచారంటే డార్లింగ్ ఈ సబ్జెక్టు మీద ఎంత మనసు పెట్టాడో అర్థం చేసుకోవచ్చు. మైత్రి మూవీ మేకర్స్ బడ్జెట్ విషయంలో రాజీ పడకుండా తెరకెక్కిస్తున్నారు. హీరోయిన్ ఇమాన్వి లుక్స్, నటన చాలా బాగా వచ్చాయని ఇన్ సైడ్ టాక్. స్వాతంత్రం రాక ముందు జరిగే నేపథ్యంలో ఫౌజీ కథ జరుగుతుందన్న విషయం తెలిసిందే. అయితే కీలకమైన ఒక యువ మహారాణి పాత్ర కోసం క్రేజీ హీరోయిన్ ని సెట్ చేసే పనిలో హను రాఘవపూడి ఉన్నట్టు లేటెస్ట్ అప్డేట్. మొదటి ప్రాధాన్యంగా అలియా భట్ పేరు పరిశీలనలో ఉన్నట్టు వినికిడి. అయితే ఆర్ఆర్ఆర్ భామ ఖాళీగా లేదు. డేట్లు అంత సులభంగా దొరికే పరిస్థితి లేదట. ఫౌజీలో నిడివి పరంగా ఎక్కడ కాల్ షీట్లు అవసరం లేదు కాబట్టి వీలైనంత వేగంగా పూర్తి చేసేలా హామీ ఇస్తే కనక ఒప్పుకునే ఛాన్స్ లేకపోలేదు. అదే కనక జరిగితే క్రేజ్ మరింత పెరుగుతుంది. కానీ ఈ పాత్ర ప్రభాస్ కు జోడి కాకపోవచ్చు. కీలక మలుపుకు దోహదం చేస్తుంది తప్పించి హీరోతో ప్రేమలో పడే టైపు కాదట. ఇంకొంచెం క్లారిటీగా చెప్పాలంటే సీతారామంలో రష్మిక మందన్న తరహాలో ట్విస్టులను అనుసంధానం చేసే తరహాలో డిజైన్ చేసినట్టు చెబుతున్నారు. మరి ఇమాన్వి క్యారెక్టర్ ఏంటంటే సైనికుడైన ప్రభాస్ ని ప్రేమించే ఒక మధ్యతరగతి యువతిగా స్పెషల్ గా ఉంటుందట.

## మరో లక్కీ ఛాన్స్ కొట్టేసిన.. 'మిస్టర్ బచ్చన్' భామ



రవితేజ హీరోగా.. హరీశ్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే. ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడిన భాగ్యశ్రీకి మాత్రం మంచి గుర్తింపు వచ్చింది. దీంతో ఈ సుందరి టాలీవుడ్‌లో ఆమె వరుస ఆఫర్లతో బిజీగా మారి పోయింది. తాజాగా ఈ భామ మరో క్రేజీ ఆఫర్ కొట్టినట్లు టాక్ వినిపిస్తుంది.కోలీవుడ్ స్టార్ హీరో సూర్య సరసన నటించేందుకు భాగ్యశ్రీకి ఆఫర్ వచ్చినట్లు సమాచారం. వెంకీ అట్లూరి దర్శకత్వంలో సూర్య ఓ సినిమా చేస్తున్నారని ఎప్పటి నుంచో టాక్ నడుస్తోంది. ఈ సినిమా కోసం భాగ్యశ్రీని హీరోయిన్‌గా అడిగినట్లు తెలుస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై తెరకెక్కుతున్న ఈ సినిమాకి జివి ప్రకాశ్ సంగీతం అందించనున్నాడట. ఈ సినిమా ఈ ఏడాది మేలో పట్టాలెక్కనుందని టాక్. ఇక భాగ్యశ్రీ ప్రస్తుతం సెల్వమణి సెల్వరాజ్ దర్శకత్వంలో దుల్కర్ సల్మాన్ హీరోగా తెరకెక్కుతున్న చిత్రం 'కాంత' సినిమాలో హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ సినిమాని రానా దగ్గుబాటి, దుల్కర్ సల్మాన్, ప్రశాంత్ పొట్లూరి, జోమ్ వర్ఘీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో ఉంది. అంతేకాక.. మహేశ్ దర్శకత్వంలో రామ్ పోతినేని 22 చిత్రంగా తెరకెక్కుతున్న ప్రాజెక్ట్‌లో భాగ్యశ్రీ నటిస్తుంది. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి కాంబినేషన్‌లో వస్తున్న కింగ్‌డమ్ సినిమా కోసం ఈమెను ఎంపిక చేసినట్లు తెలుస్తోంది.

## 'కొల్లగొట్టినాదిరో..' వచ్చేస్తోంది

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటిస్తున్న లేటెస్ట్ చిత్రాల్లో ది మోస్ట్ అవైటెడ్ మూవీ 'హరిహర వీరమల్లు' షూటింగ్ ఇప్పటికే చివరి దశకు చేరుకుంది. ఇక ఈ సినిమా నుంచి ఇటీవల సెకండ్ సింగిల్ సాంగ్ 'కొల్లగొట్టినాదిరో' అనే పాటను రిలీజ్ చేసేందుకు డేట్ , టైం ఫిక్స్ చేసినట్లు ఫిల్మ్‌మేకర్స్ వెల్లడించారు. ఈ సినిమాలోని సెకండ్ సింగిల్ సాంగ్‌ను ఫిబ్రవరి 24న మధ్యాహ్నం 3 గంటలకు రిలీజ్ చేయబోతున్నట్లు మేకర్స్ ప్రకటించారు. అయితే ఇప్పుడు ఈ పాటకు సంబంధించిన ఓ ఆసక్తికరమైన వార్త వినిపిస్తోంది. ఈ పాటను పూర్తిగా వింటేజ్ సాంగ్‌గా మనకు చూపించబోతున్నారట. ఇక ఓ భారీ ప్యాలెస్ సెట్‌లో ఈ పాటను 5 రోజుల పాటు చిత్రీకరించారట. ఇక్కడ మరో విశేషం ఏమిటంటే.. ఈ సినిమా హీరోయిన్ నిధి అగర్వాల్‌కు పవన్ కళ్యాణ్‌తో తొలి షాట్ ఈ పాటలోనే ఉందట. అంతేగాక హిందీలో అభిషేక్ బచ్చన్, ఐశ్వర్య రాయ్ కాంబోలో వచ్చిన 'గురు' మూవీలోని ఎవర్‌గ్రీన్ క్లాసిక్ సాంగ్ 'తేరే బినా' పాట తరహాలో ఈ 'కొల్లగొట్టిందిరో' సాంగ్ ఉండనుందని తెలుస్తోంది. మొత్తానికి హరిహర వీరమల్లు సెకండ్ సాంగ్‌పై వస్తున్న వరుస అప్డేట్లతో ఈ చిత్రం ఎప్పుడెప్పుడు రిలీజ్ అవుతుందా అని అందరూ ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. జ్యోతి కృష్ణ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి ఎంఎం.కీరవాణి సంగీతం అందించగా ఏ.ఎం. రత్నం భారీ బడ్జెట్‌తో ప్రొడ్యూస్ చేస్తున్నారు.



HEAD OFFICE FLAT NO 101 2ND FLOOR SADGURU APTS BEHIND BAZAR THARANKA SEC BAD 500017,
HYDERABAD TELANGANA STATE OFFICE
PHONE NAMBER 9603437744, 7729045143,9441015254,7893948284 EMAIL : JAIBHEEMTVINDIA@GMAIL. COM, WEBSITE: WWW.JAIBHEE,TV.COM